




# అయోధ్యలో అపూర్వ ఘట్టం

# ఆవిష్కృతం


రామ్‌లల్లా విగ్రహానికి వేదోక్తంగా పూజలు
పూజల్లో పాల్గొన్న ప్రధాని మోడీ
హాజరైన మోహన్ భగవత్, ఆనందీబెన్, యోగి
రామనామంతో మార్మోగిన అయోధ్యాపురి





2వ పేజీలో...

అయోధ్య, : అదిగదిగో అయోధ్యాపురి.. రఘుకుల తిలకుడు ఏలిన నగరం.. జగదభిరాముడి జన్మస్థలం.. భవ్య మందిరంలో దివ్య తేజస్సుతో బాలరాముడు కొలువుదీరడంతో.. యావత్ భారతం..పులకించిపోయింది. ప్రపంచం యావత్తూ వీక్షించి తరించింది. శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ పూజలో భాగంగా రామయ్యకు హారతి పట్టారు ప్రధాని నరేంద్ర మోదీ. 500 ఏళ్ల తరువాత శ్రీరామచంద్రుడు అయోధ్య ఆలయంలో కొలువుదీరారు. బాల రాముడి రూపంలో వజ్ర వైఢూర్యాలతో నిండు అలంకరణలో సుందర రూపుడై నిల్చుని ఉన్నారు.



2వ పేజీలో...

## అయోధ్య కార్యక్రమానికి దూరంగా అద్వానీ

అయోధ్య, : శ్రీరామ..నామం పేరు మాత్రమే కాదు. భక్తజనకోటి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన వేదమంత్రం. అనాడు.. హనుమంతుడికి సీతమ్మ ఇచ్చిన ముత్యాలహారంలో తన రామయ్య జాడ లేదని తిరస్కరించిన ఆ పవనసుతుడే రామభక్తిలో మనం దరికీ అదర్శం. పట్టాభిషిక్తుడి రాజ్యాన్ని పరిపాలిస్తాడని అంతా భావిస్తున్న సమయంలో తండ్రి మాటను ధిక్కరించలేక 14 ఏళ్లు అరణ్యవాసం చేసిన ఆ రాఘవుడు మళ్లీ తమ రాజ్యానికి విచ్చేసిన ఆధ్యాత్మిక సంబురంలో అయోధ్య నగరం పులకరించింది.



## శ్రీరాముడికి ప్రధాని తొలిహారతి

పట్టు వస్త్రాలు, వెండికిరీటం సమర్పణ



2వ పేజీలో...

## మరో 10 రోజులు

# చలి

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: నిన్నటి దక్షిణ అంతర్గత కర్నాటక నుండి ఉత్తర అంతర్గత కర్నాటక, మరత్వాడా మీదుగా తూర్పు విధర్భ వరకు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న తూర్పు గాలులలోని ద్రోణి ఈరోజు అదే ప్రాంతంలో కొనసాగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ రోజు కింది స్థాయిలోని గాలులు ఆగ్నేయం, దక్షిణ దిశల నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. దీని కారణంగాఈ రోజు, రేపు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలో ఈరోజు, రేపు కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉదయం సమయంలో పొగమంచు ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలోఆదిలాబాద్, కుమ్రం భీం, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగా రెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పొగమంచు అధికంగాఉండనుంది. తెలంగాణలోని ఏ జిల్లాల్లోనూ నేడు ఎల్లో అలర్ట్ జారీ చేయలేదు.హైదరాబాద్‌లో అకాశం పాక్షికంగా మేఘాలు పట్టి ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 30 డిగ్రీలు, 19 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది.



## పదేళ్లలో పూలే ఇప్పుడే

# గుర్తుకు వచ్చారా

పూలే స్ఫూర్తితోనే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు
పూలే పేరునే ప్రజాభవన్‌కు పెట్టుకున్నాం
ఎమ్మెల్సీ కవితకు పొన్నం స్ట్రాంగ్ కౌంటర్

హైదరాబాద్, : పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రతిష్టించాలన్నది యాదికి రాలేదా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు గుప్పించారు. కవిత డిమాండ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన శైలిలో స్పందించారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఎక్స్ వేదికగా కవితకు మంత్రి గట్టి కౌంటర్ ఇచ్చారు. మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్టించాలని కోరం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి రాలేదా అని నిలదీశారు. మహాత్మా జ్యోతిరావు పూలే తమకు సర్వదా స్మరణీయుడు అని చెప్పుకొచ్చారు. అణగారిన జీవితాల్లో వెలుగుల దారులు పంచిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే. ఆ మహనీయుడి విగ్రహం అసెంబ్లీలో ప్రతిష్టించాలని మీరు కోరడం మరీ విడ్డూరం. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి లేని మహాత్మా జ్యోతిరావు పూలేను మీకు ఎరుక చేసిన తెలంగాణ ఓటర్ల చైతన్యానికి వందనం. అణచివేతకు వ్యతిరేకంగా పూలే సలిపిన పోరాటమే మా ప్రభుత్వానికి ఆదర్శం. ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ అని పెట్టుకున్నాం, ప్రజా పాలన అందిస్తున్నాం.

2వ పేజీలో...



2వ పేజీలో...

## మరో జాబితా...

# హైటెన్షన్

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సమ యం దగ్గరపడుతోంది.. మరోసారి అధికారమే లక్ష్యం గా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ముందుకు దూసుకెళ్తోంది. ఇప్పటికే సర్వే ల అధారంగా సంచలన నిర్ణయాలు తీసుకుం టున్న వైఎస్ జగన్.. వ్యూహాలతో.. అస్త్రశస్త్రాల తో ముందుకువెళ్తున్నారు. పలు నియోజకవ ర్గాల్లో అభ్యర్థులను మార్చుతూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. సర్వేలు.. అయా నియోజకవ ర్గాల్లో పార్టీ పరిస్థితులు.. స్థానిక నాయకుల అంచనాలు.. బలం.. బలగం.. ఇలా చాలా అంశాలను పరిగణలోకి తీసుకుని.. నియోజక వర్గాల వారీగా సమీక్షలు జరుపుతూ..





## పార్టీకి ప్రభుత్వానికి మధ్య..

# సమన్వయ లోపం


హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ అన్నారు. సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టలేకపోయామన్నారు. కాంగ్రెస్ అభూత కల్పనలు, అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు.

4వ పేజీలో...

సోషల్ మీడియా దుష్ప్రచార ప్రభావం
అభూతకల్పనలు, అబద్దాల ప్రచారం
ఓటమికి ఇదే కారణమంటూ
కెటిఆర్ విశ్లేషణ

## సినీరాజకీయ ప్రముఖుల రాక

అయోధ్య, : అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరయ్యారు. ఇక అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్య మొత్తం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ÷ూమమందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడానికి బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, గాయకుడు సోనూ నిగమ్ అయోధ్యకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వివేక్ ఒబెరాయ్ మాట్లాడుతూ ఇది అద్భుతమని, మ్యాజికల్ మూమెంట్ అని చెప్పారు. రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడానికి అయోధ్యకు వస్తున్న అతిథులందరికీ ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథులందరికీ అయన శుభాకాంక్షలు తెలియచేశారు. క్రీడాకారులు సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోని, సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, రాహుల్ ద్రావిడ్, సౌరవ్ గంగూలీ, అనిల్ కుంబ్లే, మిథాలీ రాజ్, గౌతం గంభీర్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, హర్మన్ ప్రీత్ కౌర్, నీరజ్ చోప్రా, విశ్వనాథన్ ఆనంద్, సైనా నెహ్వాల్, పీవీ సింధు, కోచ్ పు÷–లలెల గోపిచంద్, పీటీ ఉష, లియాండర్ పేస్, కరణం మల్లేశ్వరి, కళ్యాణ్ చౌబే, దేవేంద ఝుంజఢ్లా, బైచుంగ్ భూటియా, బచేంద్రి పాల్, ప్రకాష్ పదుకొనేకు రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానం అందింది. బీజేపీ కురువృద్ధుడు ఎల్కే అద్వానీ తీవ్రమైన చలి వాతావరణం



కారణంగా అయోధ్య ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరుకాకూడదని నిర్ణయించుకున్నట్టుగా తెలుస్తోంది. వయసు, ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. కాగా ఎల్కే అద్వానీ ప్రస్తుత వయసు 96 సంవత్సరాలు. బాలీవుడ్ సెలబ్రిటీలు అమితాబ్ బచ్చన్, కత్రినా కైఫ్, విక్కీ కౌశల్, రణ్బీర్ కపూర్, అలియా భట్, నిర్మాత రోహిత్ శెట్టి, జాకీ ష్రాఫ్, మాధురీ దీక్షిత్, ఫిల్మ్‌మేకర్ రాజ్‌కుమార్ హిరానీతో పాటు పలువురు సెలబ్రిటీలు సాంప్రదాయ దుస్తులు ధరించి అయోధ్యకు చేరుకున్నారు. వేర్వేరు పుణ్యక్షేత్రాల నుంచి తీసుకొచ్చిన 114 కలశాల పుణ్యజలంతో రామ్‌లల్లా విగ్రహానికి అభిషేకం చేసిన పూజారులు. యోధ్య చేరుకున్న మాజీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు. ప్రయాణంలో ఆయన వెంట టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు ఉన్నారు. ప్రాణప్రతిష్ఠ వేళ దేశవ్యాప్తంగా వీఐపీలు, వీవీఐపీలు అయోధ్యకు తరలివెళ్తున్నారు. ఇప్పటికే చాలా మంది ప్రముఖులు చేరుకున్నారు. రాజకీయ, సినీ, పారిశ్రామిక, ఇతర రంగాలకు చెందినవారు ఈ జాబితాలో ఉన్నారు. మంగళవారం నుంచి భక్తులకు బాలరాముడి దర్శన భాగ్యం కలగనుంది. కాగా.. ప్రాణ ప్రతిష్ఠ అనంతరం రామ్‌లల్లాకు ముందుగా నివేదించే 56 రకాల భోగ్ ప్రసాదం ఇప్పటికే లఖ్‌నవూ నుంచి అయోధ్యకు చేరుకుంది.

చెప్పారు. దక్షిణ కోస్తా అంధ్రలో వాతావరణం పొడిగా ఉండేఅవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. తేలికపాటి నుంచి ఓ మోస్తరు పొగమంచు ఉంటుందని చెప్పారు. ఉత్తర కోస్తాంధ్రలో రేపు వాతావరణం పొడిగా ఉండగా.. రాయలసీమలో కూడా వర్షాలేమీ పడేఅవకాశం లేదని తెలిపారు. కానీ, పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల ఉండే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ కోస్తాలో కూడా పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని, తేలికపాటి నుంచి ఓ మోస్తరుగా ఉంటుందనిఅధికారులు అంచనా వేశారు. అంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో చల్లటి వాతావరణం కొనసాగుతోంది, కానీ గత మూడు సంవత్సరాలతో పోలిస్తే చలి తీవ్రత తక్కువగానే ఉంది.

విశాఖ నగరంలో ఉష్ణోగ్రతలు 29 డిగ్రీలను తాకింది. కానీ రాత్రికి 21.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు కొనసాగుతోంది. ఇది ఈ సమయంలో చాలా అత్యధికం. కానీ అల్లూరి సీతారామరాజు జిల్లా,



అనకాపల్లి జిల్లాలో మాత్రం చలి తీవ్రత కొనసాగుతున్నా, గత ఏడాది లాగాసున్నా డిగ్రీల ఉష్ణోగ్రతలు ఈసారి లేదు. కోస్తాంధ్ర ప్రాంతంలో చలి తక్కువగా ఉంది. విజయవాడ, గుంటూరు నగరాల్లో మధ్యాహ్నం వేడిగా, అర్ధరాతి చల్లటి వాతావరణం ఉందే కానీ తీవ్రమైన చలి లేదు. దక్షిణ కోస్తాంధ్రజిల్లాల్లో కూడా చలి తీవ్రత అంతగా లేదు. తిరుపతి, నెల్లూరు నగరాల్లో చలి సాధారణం కంటే తక్కువగా ఉంది. తిరుపతిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు 19 డిగ్రీలుగా నమోదయ్యింది. రాయలసీమ జిల్లాల్లో సాధారణంగా 10డిగ్రీలకు కింద ఉష్ణోగ్రతలు పడిపోవాలి. కానీ ప్రస్తుతం మాత్రం వెచ్చగా ఉంది. కర్నూలులో 20.2 డిగ్రీలు ఉండటం అసలు చలి ఉందా లేదా, ఇది చలి కాలమేనా అని ఆశ్చర్యాన్ని గురి చేస్తోంది" అని ఏపీ వెదర్ మ్యాన్ తెలిపారు.

# శ్రీరామప్రాణప్రతిష్ట సమయం

## స్పైస్‌జెట్ ప్రత్యేక ఆఫర్

న్యూఢిల్లీ, : అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ ప్రత్యేక సేల్‌ను ప్రారంభించింది. అందులో భాగంగా కనిష్ఠంగా రూ.1,622 నుంచే టికెట్ల ధరలు ప్రారంభమవుతున్నట్లు తెలిపింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలన్నింటికీ (వన్–వే) ఈ సేల్ వర్తిస్తుందని పేర్కొంది. స్పైస్‌మ్యాక్స్, యూఫస్ట్ వంటి యాడ్–అన్‌లు సహా సీట్ల ఎంపిక ఛార్జీలపై అదనంగా 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపింది. ఈ సేల్‌లో భాగంగా టికెట్ బుక్ చేసుకున్న వారు విమానం బయలుదేరడానికి 96 గంటల ముందు వరకు ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. జనవరి 22 నుంచి 28 మధ్య బుక్ చేసుకునే టికెట్లకు మాత్రమే ఈ ఆఫర్ వస్తుంది. జనవరి 22 నుంచి 2024 సెప్టెంబర్ 30 మధ్య ప్రయాణించాల్సి ఉంటుంది. ముంబయి–గోవా, దిల్లీ–జైపుర్, గువాహటి–బాగ్‌డోగ్రా వంటి ప్రముఖ మార్గాల్లో కనిష్ఠ ధర అయిన రూ.1,622 వర్తించనుంది. అయోధ్యకు రవాణా సదుపాయాలను మెరుగుపర్చడంలో భాగంగా స్పైస్‌జెట్ ఇప్పటికే వివిధ నగరాల నుంచి ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక విమానాలను ప్రారంభించనుంది. ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని వేడుకకు హాజరవుతున్న వారి కోసం ఆదివారం ప్రత్యేక విమానాన్ని నడిపింది. ఎం–సైట్, మొబైల్, యాప్, వెబ్‌సైట్, రిజర్వేషన్ కౌంటర్లు, ప్రత్యేక ట్రావెల్ ఏజెంట్ల వద్ద బుక్ చేసుకున్న అన్ని టికెట్లపై ఈ ఆఫర్ వర్తిస్తుంది.

## అయోధ్య కార్యక్రమానికి దూరంగా అద్వానీ

మొదటిపేజీ తరువాయి...

అయోధ్య, :అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నేత ఎల్కే అద్వానీ హాజరుకాలేదు. అయోధ్య రామమందిర పోరాటంలో ఆయన రథసారథిగా నిలిచారు. అయితే అయోధ్యలో విపరీతమైన చలి గాలుల కారణంగా ఆయన ఆరోగ్యం దృష్ట్యా ప్రాణ ప్రతిష్ఠకు హాజరుకాలేదని తెలుస్తోంది. ఆయనతోపాటు బీజేపీకి చెందిన మరో సీనియర్ నేత మనోహర్ జోషి కూడా ఈ కార్యక్రమానికి రాలేదు. 'వాతావరణం చల్లగా ఉండటంతో ఇరువురు నేతల వయసును పరిగణలోకి తీసుకుని అయోధ్యకు రావొద్దని సూచించాం. దీనికి వారు అంగీకరించారు' అని రామాలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ గతంలో తెలిపారు. అయితే ఇద్దరు నేతలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని వీహెచ్‌పీ వర్కింగ్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ వెల్లడించారు. అప్పటి నుంచి వీరి రాకపై సందిగ్ధం ఏర్పడింది. చలి గాలుల ప్రభావంతో అద్వానీ, జోషిలు అయోధ్యకు రావడం శ్రేయస్కరం కాదని వైద్యులు చెప్పడంతో ఇరువురు నేతలు సోమవారం జరిగిన కార్యక్రమానికి రాలేకపోయారు. 2023 డిసెంబర్‌లో రామమందిరం ప్రారంభోత్సవానికి హాజరు కావాల్సిందిగా ఎల్కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీలను వీహెచ్‌పీ ఆహ్వానించింది.

## మరో జాబితా... హైటెన్షన్

మొదటిపేజీ తరువాయి...

ఇన్‌ఛార్జులను మారుస్తున్నారు. మొదటి విడతలో 11మంది.. సెకండ్ లిస్ట్‌లో 27మంది, మూడో లిస్ట్‌లో 21 మంది.. నాలుగో లిస్ట్‌లో 9మంది.. ఇలా నాలుగు విడతల్లో 58 అసెంబ్లీ,10 లోక్‌సభ స్థానాల ఇన్‌ఛార్జ్‌లని మార్చారు. 4 విడతల్లో 58 అసెంబ్లీ,10 లోక్‌సభ స్థానాల ఇన్‌ఛార్జ్‌లని మార్చిన వైసీపీ చీఫ్ జగన్.. త్వరలోనే మరో రెండు విడతల్లో అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని సమాచారం..త్వరలో వైసీపీ మరో 4 అసెంబ్లీ, 10 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ లిస్టుతోనే ఇంకా ముగియలేదని.. వైసీపీలో ఇన్‌ఛార్జ్‌ల మార్పుపై మరిన్ని కసరత్తులు కొనసాగుతున్నాయని.. చర్చ జరుగుతోంది. త్వరలోనే మరో రెండు జాబితాలు ఉంటాయని వైసీపీ అధిష్ఠానం చెబుతుండటంతో ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో టెన్షన్ నెలకొంది. ఇదే జరిగితే.. మరో 8 నుంచి 10 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని, అలాగే నలుగురు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్‌ల మార్పు ఉండే ఛాన్స్ ఉన్నట్లు చెబుతున్నారు.అయితే ఈనెల 25లోపు ఈ మార్పులు చేర్పులన్నిటినీ పూర్తి చేయాలని సీఎం జగన్ భావిస్తున్నట్లు సమాచారం.. ఈనెల 25 నుంచి క్యాడర్‌తో సీఎం జగన్ సమావేశాలు చేపట్టబోతున్నారు. దీంతో అప్పటికల్లా ఇన్‌చార్జ్‌ల మార్పుల చేర్పుల ప్రక్రియను పూర్తిచేయాలని జగన్ భావిస్తున్నారు. దీంతో రాబోయే లిస్టుల్లో ఎవరి పేరు ఉంటుందో అన్న టెన్షన్ ఆ పార్టీ నేతల్లో కనిపిస్తోంది.

## శ్రీరాముడికి ప్రధాని తొలిహారతి

మొదటిపేజీ తరువాయి...

నిర్ణయించిన సమయానికే శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య ప్రాణ ప్రతిష్ఠ క్రతువు ప్రారంభమైంది. 11 రోజులగా ఉపవాసంలో ఉన్న ప్రధాని మోదీ శ్రీరామచంద్రుడికి పట్టువస్త్రాలు, వెండి కిరీటం సమర్పించారు. 12 గంటల 29 నిమిషాలకు అభిజిత్ లగ్న శుభముహూర్తాన బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. స్వామివారికి మొదటి హారతి ప్రధాని మోదీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతోపాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా పాల్గొన్నారు. రామజన్మభూమి అయోధ్యలో రామందిరం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో బాలరాముడికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రుడికి ప్రధాని మోదీ పట్టువస్త్రాలు, వెండి కిరీటం సమర్పించారు. అనంతరం పూజలు నిర్వహించారు. స్వామికి తొలిహారతి ఇచ్చారు. దేశంలోని ప్రముఖులంతా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం శ్రీరామచంద్రుడి ఫోటోలు మొట్టమొదటిసారిగా బయటికి వచ్చాయి. దివ్యమైన రూపంతో భక్తులకు శ్రీరాముడు దర్శనమిచ్చాడు. రాముడిని చూడడానికి రెండు కళ్లు సరిపోవడం లేదని భక్తులు చెబుతున్నారు.

## పదేళ్లలో పూలే ఇప్పుడే గుర్తుకు వచ్చారా

మొదటిపేజీ తరువాయి...

మహాత్మా జ్యోతిరావు పూలే మాకు సర్వదా స్మరణీయుడు. బీసీలను వంచించిన మీరా బీసీల సంక్షేమం గురించి మాట్లాడేది?. మీ నియంతృత్వానికి ఎదురు తిరిగితే ఒక బీసీ మహిళ అని చూడకుండా జగిత్యాల మున్సిపల్ చైర్మన్‌ను ఏడిపించింది మీరు కాదా? బీసీ బిడ్డగా అడుగుతున్నా.. మీ నియోజకవర్గంలో ఎంతమంది బీసీలకు మీరు అధికారాలు ఇచ్చారు? బీసీ మంత్రిగా ఉన్నా.. నేను ఉద్యమకారుడినే.. అణగారిన వర్గాలకు అన్నని, సబ్బండ కులాలకు సోదరుడిని. మంత్రిగా ఉండి బీసీల హక్కుల కోసం పోరాడతా. మీ పార్టీ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక అధ్యక్ష పదవి, లీడర్ ఆఫ్ అపొజిషన్ బీసీలకు ఇవ్వగలరా? గత మీ ప్రభుత్వంలో శాసనసభ స్పీకర్, శాసన మండలి చైర్మన్ బీసీలకు ఎందుకు ఇవ్వలేదు?' ఎక్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## విజయవాడకు వస్తున్న అంగన్‌వాడీల అరెస్ట్ ఎక్కడిక్కడే అడ్డుకున్న పోలీసులు

**విజయవాడ,యదార్థవాది ప్రతినిధి, జనవరి 22:** రాష్ట్రంలో అంగన్వాడీల చలో విజయవాడ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. విజయవాడకు వస్తున్న అంగన్వాడీలను పోలీసులు ఎక్కడిక్కడ అరెస్టులు చేసారు. దీంతో ఏపీలో వాతావరం ఒక్కసారిగా హీటెక్కింది. విజయవాడకు వస్తున్న అంగన్వాడీలను పోలీసులు అరెస్ట్ చేసి కృష్ణా జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో అక్రమంగా నిర్బంధించారు. ఛలో విజయవాడ నేపథ్యంలో విజయవాడ లో పెద్ద ఎత్తున అంగన్వాడీలను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన కార్యకర్తలను మచిలీపట్నంలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ట్రైనింగ్ సెంటర్‌లో వెయ్యి మందిపైగా అంగన్వాడీ కార్యకర్తలను నిర్బంధించారు. నిర్బంధించిన వారిలో గత నాలుగు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ఓ అంగన్వాడీ కార్యకర్త ఉన్నారు. అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ ట్రైనింగ్ సెంటర్ వద్ద సీపీఎం, సీఐటీయు నేతలు ఆందోళనకు దిగారు. అంగన్వాడీ కార్యకర్తలను విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు.

# అయోధ్యలో అపూర్వ ఘట్టం ఆవిష్కృతం

మొదటిపేజీ తరువాయి...

నిండు అలంకరణలో బాల రాముడిని చూసేందుకు రెండు కళ్లు సరిపోవు. సుందర రూపుతో, చిరు దరహాసం చిందిస్తూ మనోహరంగా ఆ శ్రీరామచంద్రుడు నిలుచుని ఉన్నారు. మనోహర రూపంతో కొలువుతీరిన రాములో పాదాల చెంత పద్మాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. బాలరాముడి ప్రాణప్రతిష్ఠాపన చేశారు. అభిజిత్ ముహూర్తంలో వేద పండితులు బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠాపన చేశారు. అయోధ్య లో వందల ఏళ్ల నాటి కలను సాకారం చేస్తూ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. రామాలయ ప్రారంభోత్సవం అంబరాన్నంటింది. నవనిర్మిత రామ మందిరంలో నీలమేఘశ్యాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగిన ఆ మహోన్నత ఘట్టాన్ని వీక్షించి భక్తజనం తమ అంతరంగంలో ఆత్మారాముడిని కొలుచుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రాణప్రతిష్ఠ క్రతువు ప్రారంభమైంది. ప్రధాని మోదీ స్వామివారికి పట్టువస్త్రాలు, వెండి ఛత్రం సమర్పించారు. రామ్‌లల్లా విగ్రహం వద్ద పూజలు చేశారు. 12.29 నిమిషాలకు అభిజిత్ లగ్నంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవం జరిగింది. అయోధ్య బాలరాముడి దర్శనంతో భారతావని పులకించిపోయింది. ఎడమచేతిలో విల్లు, కుడిచేతిలో బాణంతో స్వర్ణాభరణాలు ధరించి చిరు దరహాసం, ప్రసన్నవదనంతో బాలరాముడు దర్శనమిచ్చారు. ప్రాణప్రతిష్ఠ సమయంలో గగనవీధుల నుంచి ఆలయంపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. ఈ క్రతువుల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్, యూపీ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ప్రాణప్రతిష్ఠకు ముందు పుజాసామాగ్రితో ఆలయంలోకి ప్రవేశిస్తోన్న వీడియోను మోదీ షేర్ చేశారు. 'ఈ దివ్యవేడుకలో భాగమైనందుకు నాకు అంతులేని ఆనందంగా ఉంది' అని ఉద్వేగానికి గురయ్యారు. ఇకపోతే రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. నగరం మొత్తం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఎటు చూసినా రామనామ స్మరణతో మార్మోగింది.



నగరమంతా రామ్ లీల, భగవద్గీత కథలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ మహత్కార్యానికి దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామిజీలు కలిపి దాదాపు 7 వేల మంది విచ్చేశారు. రాజకీయ, సినీ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు ప్రాణప్రతిష్ఠ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించి పులకించిపోయారు. యావత్ భారతదేశం మొత్తం నేడు రామనామ స్మరణతో మార్మోగింది. వందల ఏళ్లనాటి కోట్లాది మంది హిందువుల కల నెరవేర సమయం ఆసన్నమైన తరుణంలో ప్రజలంతా భక్తిభావంతో ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రపంచం నలు మూలల ఉన్న భారతీయవులు, హిందువులు ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ఆవిష్కృతం కావడంతో పులకరించిపోయారు. బాల రామయ్య ప్రాణ ప్రతిష్ట జరుగుతోన్న శుభ తరుణాన్ని పురస్కరించుకొని దేశమంతా రామ నామంతో మార్మోగింది. జగభిరాముడిని కొలువు తీర్చేందుకు అయోధ్య ముస్తాబైంది. ఆలయంలో ప్రతి మూల, దీపాలు, పూలతో సర్వాంగసుందరంగా అలంకరించబడ్డాయి. యోధ్య వేడుకల్లో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి సినీ, రాజకీయ, క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు అయోధ్య బాట పడుతున్నారు. ఈ మహోన్నత క్రతువు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా ప్రధాని మోదీకి ఓ లేఖను రాశారు. అయోధ్య రామ మందిరంలో రాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ట జరుగనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఈ లేఖను రాశారు. లేఖను ప్రముఖ సోషల్ మీడియా ఎక్స్‌లో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్రపతి ముర్ము హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా పండగ వాతావరణం కొలకొందని, ఇది భారతదేశం ఆత్మను ప్రతిబింభిస్తుందని లేఖలో పేర్కొన్నారు. శ్రీ రాముడు అందించిన ధైర్యం, ఏకాగ్రత, కరుణ వంటి గుణాలు ఈ ఆలయం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతుందని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి లేఖలో పేర్కొంటూ మనుషుల సామాజిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరిని ప్రేమ, గౌరవంతో చూడాలని ప్రభు శ్రీరామ గొప్ప సందేశాన్ని అందించారని పేర్కొన్నారు. న్యాయ పరిపాలన, ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని, ఇది ప్రస్తుతం మన దేశ పరిపాలనలో కనిపిస్తోందని రాష్ట్రపతి ముర్ము అభిప్రాయపడ్డారు. అలాగే నరేంద్ర మోదీ చేపట్టిన అనుష్టానం గురించి ప్రస్తావించారు. ప్రధాని చేపట్టిన 11 రోజుల అనుష్ఠానం ఒక పవిత్రమైన ఆచారం మాత్రమే కాదని, శ్రీరామునికి త్యాగం, సమర్పణకు ప్రతీక అని రాష్ట్రపతి లేఖలో పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజల జీవితాల్లో రాముడి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ.. రాముడు భారతదేశ సాంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వం. ఆయన చేసిన పనులు ఆదర్శప్రాయం అంటూ చెడుపై మంచి నిత్యం యుద్ధం చేస్తుందని, విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. అలాగే చీకటిలో ఉన్నప్పుడు రామ నామం వెలుగు చూపిందని, ఆ నామం తనను రక్షించిందని, ఇప్పటికీ తనను కాపాడుతోందని రాముడి గురించి మహాత్మా గాంధీ చెప్పిన అంశాలను ఆమె ఉటంకించారు. దేశ వ్యాప్తంగా ప్రజలు రాముడి జీవితం, ఆలయ ప్రాణ ప్రతిష్టను జరుపుకునేలా వివిధ ప్రాంతాలలో ఉత్సవాలు జరుగుతున్నాయి. సుదీర్ఘ స్వప్నం సాకారం కాబోతోండడంతో కోట్లాది కళ్లు అమహాఘట్టం కోసం వేచిచూసాయి. ఇటాలీవుడ్ తరపున మెగాస్టార్ చిరంజీవి ఆయన సతీమణి సురేఖ హీరో రామ్ చరణ్ అయోధ్య కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యారు.

వందల ఏళ్ల దుర్మార్గానికి చరమగీతం పాడినట్లు అయ్యింది. ప్రాణప్రతిష్ట విజయవంతం కానుండడంతో ఇక ప్రజలంతా అయోధ్య రాముడి దర్శనం చేసుకునే వీలు కలిగింది. ఈ క్రమంలో అయోధ్య కోసం అమరులైన ఎందరో సాధువులు, సంతుల, కరసేవకులు వారి జీవితాలు ధన్యం అయ్యాని భావించాలి. వారిని మనమంతా నిరంతరం స్మరించుకోవాలి. మొత్తంగా ఇప్పుడు వందల ఏళ్ల కల సాకారమయ్యింది. అయోధ్యలో రామయ్యకు దివ్యమైన భవ్యమైన మందిరం కట్టడం ద్వారా ముష్కర దాడులకు సమాధానం చెప్పగలిగాం. 500 ఏళ్ల పోరాటంలో అయోధ్య ఒక విజయ చిహ్నంగా నిలిచిపోగలదు. అయోధ్య ప్రాణప్రతిష్ఠ దివ్య ముహూర్తం 84 సెకండ్లపాటు కొనసాగింది. మధ్యాహ్నం 12:29:03 గంటల నుంచి 12:30:35 వరకు కొనసాగింది. ఈ సమయంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఎన్నాళ్లో వేచిన జనహృదయం ఉప్పొంగేలా ..రామభక్తులంతా ఆ బాలరాముని దర్శనం కోసం తపిస్తున్న కల సాకార మయ్యింది. అల సాకేతపురిలో జన్మించి.. సరయూ నది ఒడ్డున ఆటలాడి.. తండ్రిమాట జవదాటని పితృవాక్య పరిపాలకుడిగా ఎదిగి.. ప్రజా హృదయ సామ్రాట్టుగా విరాజిల్లుతున్న అదర్శ పురుషుడు, అవతారమూర్తి ప్రాణప్రతిష్ఠ సుముహూర్తం అంతా అనుకున్నట్లుగా పూర్తి కావడం భారీతీయులకు గర్వకారణం. బాలరాముడి నేత్రోన్మీలనాన్ని తిలకించిన జనం పులకరించారు. మరపురాని ఈ వేడుకలను కనులారా వీక్షించేందుకు.. సంబరాల్లో ప్రత్యక్షంగా పాలుపంచుకుని ఆ జ్ఞాపకాలను మననం పొరల్లో దాచుకునేందుకు.. దేశం నలుమూలల నుంచి తరలి వచ్చి భక్తులతో అయోధ్యాపుర వీధులన్నీ నిండి పోయాయి. లౌడ్ స్పీకర్లలో వినిపించే రాముడి పాటలతో.. రామయ్య భజనలతో మారుమోగాయి!! రెపరెపలాడుతూ ఎగిరే రామ ధ్వజాలతో.. రామనామ సంకీర్తన చేసే సాధుసంతులతో అధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందడి నడుమ.. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు అభిజిత్ లగ్నంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలు అయ్యింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో పాల్గొని రాముడి విగ్రహం కళ్లకు కట్టిన పుసుపు వస్త్రాన్ని తొలగించి తొలి దర్శనం అందుకున్నారు. మొత్తంగా అయోధ్య ఘట్టం భారతీయ సంస్కృతీ సంప్రదయా లకు చిరునామాగా నిలవనుంది. వేలాది మంది బలిదానాలకు సమాధానం దక్కింది. దాదాపు 500 ఏళ్ల కల సాకారం అయ్యింది. ఈ ఉద్విగ్న ఘట్టంలో ప్రజలంతా మమేకం కావడం..ప్రపంచ వ్యాప్తంగా రామనినాదం మార్మోగం మరువలేని అనుభూతి కానుంది. అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ అత్యంత వైభవంగా సాగింది. ఈ అద్భుతమైన, అరుదైన ఘట్టాన్ని చూసేందుకు, శ్రీరాముడి ఆశీస్సులు పొందేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు సహా రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులతో పాటు దేశ నలుమూలల నుంచి భక్త జనులు అయోధ్యకు తరలి వచ్చారు. గత పది రోజులుగా అయోధ్యలో ప్రాణప్రతిష్ఠాపన క్రతువులను వేదోక్తంగా నిర్వహించారు. అయోధ్యకు వెళ్లలేక, ఈ అద్భుత క్షణాలను నేరుగా అస్వాదించలేకపోతున్నా మని భావించిన కోట్లాది రామ భక్తులు టీవీల ముందు అఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించారు. ఈ మొత్తం వ్యవహారంలో అంలే గత దశాబ్ద కాలంలో ప్రధాని మోడీ తీసుకున్న చొరవ, సుప్రీం తీర్పు, దేశవ్యాప్తంగా ప్రజల మద్దతు కారణంగా అయోధ్య వ్యవహారం కొలిక్కి వచ్చింది. ఇందులో రాజకీయం లేదు. రాజకీయ జోక్యం లేకుంటే అయోధ్య పరిష్కారం అయ్యేది కాదు. ఈ మాత్రం జ్ఞానం లేని కాంగ్రెస్‌తో పాటు, విపక్ష నేతలు దీనిని రాజకీయం చేసి అభాసు పాలయ్యారు. ప్రజలతో కలసి నడవాలన్న జ్ఞానాన్ని పొందలేదు. రామమందిరం ప్రతిష్ఠా కార్యక్రమాన్ని పురస్కరించుకొని అలయ ప్రాంగణంలో దాదాపు 2 గంటల పాటు మంగళ ధ్వనులు ప్రతిధ్వనించాయి. దీనికోసం భారతీయ సంప్రదాయానికి చెందిన ఘటం (ఏపీ), మృదంగం, నాదస్వరం (తమిళనాడు), వీణ (కర్ణాటక) తదితర 50 రకాల సంప్రదాయ సంగీత వాయిద్యాలను సిద్ధం చేశారు. 22న ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. దాదాపు 70 సంవత్సరాల పాటు ఒక గుడారానికి పరిమితమై అక్కడే పూజలందు కుంటున్న పాత రామ్ లల్లా... 21న రాత్రి శయన హారతి అనంతరం 22న సోమవారం కొత్త అలయంలో మేల్కొన్నారు. అదివారం రాత్రి హారతి తర్వాత పాత విగ్రహాన్ని నూతనంగా నిర్మించిన రామమందిరంలోకి తరలించారు. అలాగే లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, స్వామి హనుమ విగ్రహాలను కొత్త అలయంలోకి తీసుకెళ్లారు. దశాబ్దాల అనంతరం ఈ నెల 20, 21వ తేదీల్లో పాత అలయం మూసి ఉండటంతో భక్తులకు వరుసగా రెండు రోజుల పాటు రామ్ లల్లా దర్శనం లభించలేదు. ఇప్పుడు వారందరికీ అయన కొత్త మందిరంలో దర్శన భాగ్యం కలిగించనున్నారు. కొత్తగా ప్రతిష్ఠించే బాల రాముడి విగ్రహం ముందు భాగంలోనే.. ఈ విగ్రహాలను కూడా ఉంచుతారు. రామ్‌లల్లా పాత విగ్రహం ఎత్తు కేవలం అరు అంగుళాలు మాత్రమే కాగా, మిగిలిన విగ్రహాలు అంతకంటే చిన్నవి. ఈ నేపథ్యంలోనే.. పెద్ద విగ్రహాన్ని తయారు చేయించాలని ట్రస్టు నిర్ణయించింది. బాల రాముడి ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని సోమవారం (22న) సాయంత్రం అయోధ్య నగరాన్ని 10లక్షల మట్టి దీపాలు వెలిగించారు. నగరంలోని 100 అలయాలతో పాటు ఇతర ప్రధాన కూడళ్లను దీపాలతో అలంకరిస్తామని ట్రస్టు అధికారులు వెల్లడించారు. ఇక.. అయోధ్యలోని రామమందిరం లో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠకు సంబంధించిన పూజా క్రతువుల్లో 121మంది అచార్యులు పాల్గొన్నారు.

అదిలాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తోంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు రావడంతో మంచి ఊపు మీదున్న బిజెపి రాబోయే లోక్ సభ ఎన్నికలకు బీజేపీ అధిష్టానం నేరుగా రంగంలోకి దిగింది. కేంద్రంలో అధికారమే చేపట్టడమే లక్ష్యంగా .. మూడోసారి అత్యధిక స్తానాల్లో సీట్లు గెలిచేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణపై ప్రత్యేక ద్రుష్టి సారించారు.కేంద్ర మంత్రి అమిత్ షా నాయకత్వం లో ఢిల్లీలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసారు . జెపి నడ్డా , అమిత్ షా,బి.ఎల్ సంతోష్ లు పాల్గొన్న ఈ సమావేశంలో పార్లమెంట్ క్లస్టర్ ఇంఛార్జిలు పాల్గొన్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై క్యాడర్‌కు ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశం లో అమిత్ షా మాట్లాడుతూ.. ధన ప్రమేయం లేని ఎన్నికలు జరగాలి .. ప్రజా స్వామ్యం బతకాలి.. సామాన్యుడు సైతం ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి రావాలని అన్నారు. 2047 సంవత్సరం వరకు బీజేపీ ఉండాలని ? దేశానికి బీజేపీ అవశ్యకత చాలా ఉందని ? స్వాతంత్ర్యం వచ్చి వంద ఏళ్లు పూర్తి తెలంగాణలో 5 ప్రాంతాల నుంచి ప్రారంభించబోయే ఈ యాత్రలు , పార్లమెంట్ క్లస్టర్ వారీగా చేయడం జరుగుతుంది. ఈ ఎన్నికల్లో జనం గుండెల్లో నాటుకుపోయే ఎజండాలతో వెళ్ళాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.. అందులో భాగంగానే .. తెలంగాణ అప్పులు తీరాలన్న , తెలంగాణ అభివృద్ధి చెందాలన్న మరో సారి మోడీ అధికారం లోకి రావాలి? ఈ అంశంతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ ఆలోచన ఉంది.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికకై ఇప్పటికే కసరత్తులు మొదలు పెట్టింది. మొన్న ఫలితాలను సృష్టిలో పెట్టుకున్న బిజెపి నార్త్ తెలంగాణలో తన సత్తా చాటుకుంది. ఈ ఎన్నికల్లో సౌత్ తెలంగాణా లో బోణీ కొట్టి పాగా వేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.ముఖ్యంగా ఎంపీ టికెట్ల ఆశిస్తున్న వారిపై బీజేపీ అగ్రనేత అమిత్ షా స్పెషల్ ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రజలలో క్రేజ్ ఉన్న నాయకునికే టికేట్ ఇవ్వాలని .. ఇందుకు సంబంధించిన ఫీడ్ బ్యాక్ సైతం ఎప్పటికప్పుడు గోప్యంగా తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఒకరకంగా చెప్పాలంటే గెలిచే దమ్మున్న వారికే టికెట్ ఇచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# మండపేట బహిరంగసభలో బాబు క్లారిటీ



మండపేట: టీడీపీ జనసేన కూటమి ఏర్పడినప్పటి నుంచి మండపేట అసెంబ్లీ నియోజకవర్గం సీటుపై సర్వత్రా అసక్తి నెలకొని ఉంది. జిల్లాలోనే మండపేటకు ఓ ప్రత్యేక స్థానం ఉండడంతో అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంతటా ఈ సీటుపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ రెండు పార్టీలు కూడా సీటును ఏ పార్టీ అభ్యర్థికి ప్రకటించినా ఉమ్మడిగానే కలిసి పని చేస్తామని చెప్పినప్పటికీ సీటు కోసం ఎవరికి వారు ముమ్మర ప్రయత్నాలు చేయసాగారు. ఈ నేపథ్యంలో మండపేటలో నిర్వహించిన బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన ప్రసంగం మధ్యలో మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును ఇక్కడి ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రకటించడంతో సభలో హర్షధ్వానాలు మిన్నంటాయి. మండపేట రా కదలిరా సభావేదిక సాక్షిగా చంద్రబాబు క్లారిటీ ఇవ్వడంతో టీడీపీ శ్రేణులు కేరింతలు కొట్టాయి. దీంతో టీడీపీ జనసేన కూటమిలో భాగంగా అదే సభకు హాజరై బాబు పక్క సీట్లో కూర్చొన్న జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ల లీలాకృష్ణ ఒక్కసారిగా ఖంగు తిన్నట్టు అయింది. ఇప్పటివరకు మండపేట సీటు తనదేనని చెప్పు కొచ్చిన లీలాకృష్ణ ముఖం ఢీలా పడ్డట్టయింది. అంతేగాక అదే సభకు హాజరైన లీలాకృష్ణ అభిమానులు, జన సైనికులు కూడా అమాట విన్నతర్వాత నిరుత్సాహానికి లోనయ్యారు. సీటు ఎవరికొచ్చినా గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఇరువురు నాయకులు మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినప్పటికీ మా నాయకుడి కంటే మా నాయకుడికే సీటు అని రెండు పార్టీల్లో కార్యకర్తలు కూడా ప్రచారం చేసుకున్న విషయం విధితమే. అయితే సభలో జోగేశ్వరరావును గెలిపించుకోవాలన్న చంద్రబాబు మాటలు లీలాకృష్ణ అభిమానుల గుండెలు గుబేల్ మనిపించాయి. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంను తాను 43 ఏళ్ళుగా చూస్తున్నానని ఈ నియోజకవర్గం ప్రశాంతంగా ఉండే ప్రాంతమని మండపేట గొప్పతనాన్ని కొనియాడారు. ఇప్పుడున్న మండపేట నియోజకవర్గం గతంలో అలమూరుగా ఉన్నప్పటి నుంచి ప్రశాంత వాతావరణం కలిగిన ప్రాంతంగా ఉందన్నారు. మండపేటలో వేగుళ్ళ జోగేశ్వరరావుకు మూడు సార్లు విజయాన్ని అందించారని గుర్తు చేస్తున్న సమయంలో వెంటనే ఎమ్మెల్యే వేగుళ్ళ సీట్లోంచి లేచి సభలోని వారందరికీ రెండు చేతులు జోడించి నమస్కరించారు. అశాంతితో ఉన్న నియోజకవర్గంలో ప్రశాంత కావాలంటే ఎమ్మెల్యే వేగుళ్లను మళ్ళీ గెలిపించుకోవాలని బాబు కోరారు. రౌడీయిజానికి భయపడో, కులం మతం అని రెచ్చగొట్టినా ఆ కులం మనల్ని కాపాడే పరిస్థితి ఉండదన్నారు. ప్రజలందరినీ కాపాడేది శాంతి, సుపరిపాలన అని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రజలకు అభివృద్ధి కూడా అవసరమన్నారు. ఇవన్నీ జరగాలంటే టీడీపీ జనసేన కార్యకర్తలు కలిసి పనిచేసి ఎమ్మెల్యే వేగుళ్లను గెలిపించుకు తీరాలని బాబు పిలుపునిచ్చారు

# ప్రజల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ బీ.యం. సంతోష్



జోగులాంబ గద్వాల జిల్లా : జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బీ.యం. సంతోష్ అదేశించారు. జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సమావేశం హాలు నందు సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను అయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి ప్రజావాణి ద్వారా వచ్చే పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 28ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై12, అసరా పింఛన్లకు 3, ఇతర సమస్యలకు సంబంధించి13 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులకు హెచ్-సెక్షన్లో రశీదు ఖచ్చితంగా ఇవ్వాలన్నారు. కౌంటర్ పెట్టి రిపోర్ట్ తీసుకోవాలన్నారు. అనంతరం వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు.తదనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 26న జరిగే గణతంత్ర దినోత్సవానికి సంబంధించి సంబంధిత అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయాలని, ప్రోటోకాల్, మంచినీరు, స్నాక్స్, ఫ్లవర్ డేకరేషన్, అరోగ్య, ఫైర్, స్టాల్స్, అయా శాఖల అధికారులు మొదలైన అన్ని ఏర్పాట్లు చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, అర్డిఓ చంద్రకళ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య కార్మికులకు ప్రధాని ప్రశంసలు

### కార్మికులపై పూలవర్షం చల్లిన మోడీ

అయోధ్య, : అయోధ్య రామ మందిర్ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం ప్రధాని మోదీ అలయ నిర్మాణంలో భాగమైన కార్మికులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోదీ కార్మికులపై గులాబీ పూలవర్షం కురిపించారు. బుట్టలో పూలను తీసుకుని కూర్చున్న కార్మికులపై చల్లారు. ఇప్పటి వరకు మీరు దేవుడి ఆశీస్సులు పొందారని..ఇప్పుడు మీరు దేశం మొత్తం ఆశీస్సులు పొందుతున్నారని మోదీ అన్నారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రాణ ప్రతిష్టకు హాజరైన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. శ్రీరాముని పవిత్రోత్సవాన్ని చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ప్రస్తుతం రామ మందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం మొదటి దశ పనులు పూర్తి చేసి, అనంతరం శంకుస్థాపన చేశారు. దీని తరువాత చాలా పని మిగిలి ఉంది. ఈ మిగిలిపోయిన పనులకు సంబంధించి ప్రధాని మోదీ కార్మికులతో మాట్లాడుతూ.. తమ పనుల్లో వేగం పెంచాలన్నారు. రామమందిర నిర్మాణంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారని.. వారు పగలు, రాత్రి అనే తేడా లేకుండా శ్రమిస్తున్నారని వారిని కలుసుకుని ప్రోత్సహించారు.

పోల్చితే 10.35 కోట్ల అదాయం పెరిగినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ తెలిపారు. గత సీజన్‌లో రూ.347.12 కోట్ల అదాయం వచ్చింది. ఈ ఏడాది అలయానికి 'అరవణ' ప్రసాదం విక్రయం ద్వారా రూ.146,99,37,700, 'అప్పం' విక్రయం ద్వారా రూ.17,64,77,795 వచ్చునట్లు అలయ మేనేజ్‌మెంట్ తెలిపింది. కానుక (నైవేద్యం)గా ఇచ్చిన నోట్లు, నాణేల లెక్కింపు ఇంకా జరగలేదు. అవి 10 కోట్ల వరకు ఉంటుందని టీడీబీ అంచనా వేస్తోందిట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు ప్రకారం, ఈ సీజన్‌లో 50,06412 మంది యాత్రికులు శబరిమలకు చేరుకున్నారు. గత ఏడాది ఈ సంఖ్య 44 లక్షలుగా ఉంది. ఈసారి 5 లక్షల మంది యాత్రికులు అదనంగా అయ్యప్పను దర్శించుకున్నారు. 41 రోజుల పాటు సాగిన మండల-మకరవిళక్కు సీజన్ ముగియడంతో శబరిమల అలయాన్ని శనివారం మూసివేశారు. సీజన్‌కు 7 నెలల ముందుగానే ఏర్పాట్లు ప్రారంభించినట్లు ఎఈః తెలిపింది. స్వార్థ ప్రయోజనాలతో కొందరు పాదయాత్రకు సంబంధించి తప్పుడు సమాచారం సృష్టించేందుకు ప్రయత్నించారని అలయ నిర్వాహకులు తెలిపారు. అయితే పాదయాత్ర సజావుగా సాగిందన్నారు. జనవరి 15న మకరవిళక్కు ఉత్సవం.. శుక్రవారం మలికప్పురం అలయంలో 'గురుతి' నిర్వహించారు.ఈ ఏడాది మండల-మకరవిళకం సందర్భంగా అదాయం గణనీయంగా పెరిగింది. ఖాళీఅ పంపాకు సర్వీసులు నిర్వహించడం ద్వారా ఈసారి 38.88 కోట్లు వచ్చింది.

# అయోధ్యతో పెదముక్తేవి శ్రీ లక్ష్మణయతీంద్రులకు సంబంధం

**ఆనాటి కరసేవలో ముందుండి నడిచిన మహానుభావుడు**

విజయవాడ, : అయోధ్యలో ఇప్పుడు నభూతో అన్నరీతిలో జరుగుతున్న రాంలల్లా ప్రతిష్ఠాపనకు, కృష్ణా జిల్లా పెదముక్తేవి శ్రీ లక్ష్మణయతీంద్రులకు సంబంధం వున్న వాస్తవం చాలా మందికి తెలియక పోవచ్చు. పెదముక్తేవి శ్రీశ్రీశ్రీ సీతారామ యతీంద్రులకు శ్రీ లక్ష్మణ యతీంద్రులు పిత్రుపాదులు... బాబ్రీ మసీదు విధ్వంసం నేపథ్యంలో 1992, డిసెంబర్ 6న బాలరాముడి విగ్రహాన్ని ప్రస్తుతం ప్రతిష్ఠ జరుగుతున్న స్థలంలో స్థాపించిన ఘనత లక్ష్మణుల వారిదే. అనాటి కరసేవలో పాల్గొని మార్గదర్శనం చేసిన ప్రముఖ అగ్రశ్రేణి కరసేవకులు వారు. ఉత్తుంగ తరంగంలా ఎగిసిన నాటి కరసేవా ఉద్యమంలో వయసును సైతం లెక్కచేయకుండా పాల్గొని, అ క్రమంలోనే అరోగ్యం క్షీణించి పరమపదం చేరుకున్నారు. శ్రీ రామచంద్ర ప్రభువు మరొక్కసారి మనకోసం, మనదైన అయోధ్యానగరిలో అవిర్భవించబోతున్న ఈ పవిత్ర సమయంలో అయన మనమధ్య ఇవాళ భౌతికంగా లేకపోవచ్చు.కాని పరమపదం నుండి వారు ఈ దివ్యమైన, అద్వితీయమైన రామప్రతిష్ఠా ఘట్టాన్ని వారు అనందాతిశయంతో, పారవశ్యంతో తిలకిస్తూ వుండివుంటారు..! శ్రీశ్రీ లక్ష్మణయతీంద్రులవంటి అసంఖ్యాక కరసేవకుల స్వప్న సాఫల్యానికి గుర్తుగా ఇవాళ అయోధ్యలో భవ్య రామమందిరం వెలుస్తోంది. ఈ శుభ సమయంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మణ యతీంద్రులను స్మరించుకోవడం చాలా అనందంగానూ, ఉద్వేగంగానూ వుంటుంది.

# క్యాట్ ఒలింపియాడ్ ఫలితాలలో ఆర్మూర్ శ్రీ చైతన్య విధ్యార్థుల ప్రభంజనం

అర్మూర్:అర్మూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విధ్యార్థులు జాతీయ స్థాయిలో జరిగే నాలెడ్జ్ అసేస్మేంట్ టెస్ట్ లో సత్తా చాటారు. ఈ ఒలింపియాడ్ ఎగ్జామ్ రెండు దశలలో జరుగుతుందని మొదటి దశలో అర్హత సాధించినవారు రెండవ దశలో జరిగే ఎగ్జామ్ కి అర్హత సాధిస్తారు. ఈ ఎగ్జామ్ రెండవ దశ ఫలితాలు నేడు ప్రకటించారు. ఈ ఫలితాలలో అర్మూర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న బండారి శ్రీ ధాత్రి, ఎనిమిదవ తరగతి చదువుతున్న రిషివర్ధన్ బాస మరియు చిలివెరి రానేష్ లు వెయ్యి రూపాయల నగదు బహుమతి, బంగారు పతకం మరియు మెరిట్ సర్టిఫికేట్ ను గెలుపొందారు.అలానే వివిద తరగతులకి చెందిన ముప్పై మంది విధ్యార్థులు గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికేట్ ను గెలుపొందారు. క్యాట్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముత్తు నందిపాటి,డీన్ సంతోష్ , సి ఇంఛార్జి రాకేష్ మరియు అధ్యపక బృందం పాల్గొన్నారు



అయోధ్య రామ మందిరానికి ఏకంగా రూ.52 లక్షలు విరాళంగా ఇచ్చింది. రామ కథలను చదివి, వాటిని చెప్పేందుకు పలు ప్రదర్శనలు ఇచ్చింది. ఇలా బాలికకు 10 సంవత్సరాల వయస్సు నుంచి రామ కథలు చెబుతూ సేకరించిన విరాళాలను అయోధ్య రామమందిరం నిర్మాణానికి విరళంగా అందించింది. ఇంత చిన్న వయసులో అంతపెద్ద మొత్తం విరాళంగా అందించిన బాలిక ప్రస్తుతం అందరి ప్రసంశలు అందుకుంటోంది. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన భవికా మహేశ్వరి అనే 14 ఏళ్ల బాలిక అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరుగుతోందని తెలుసుకోంది. అందుకు ప్రజలు తమకు తోచినంత విరాళాలు అందిస్తున్నారనే విషయం బాలిక చెవిన పడింది. అంతే.. తానూ అలయానికి విరాళం అందించాలని అనుకుంది. అప్పటి నుంచి బాలరాముడి కథలు చదవడం ప్రారంభించింది. తాను చదివిన కథలను కొవిడ్ ఐసోలేషన్ సెంటర్లు, లాజ్‌పూర్ జైలు, బహిరంగ సభల్లో ప్రజలకు చెప్పింది. 2021లో లాజ్‌పూర్ జైలులో ఉన్న దాదాపు 3200 ఖైదీలకు రాముడి కథలను చెప్పగా వారు రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. అలా భవికా తాను 11 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకూ 50 వేల కిలోమీటర్లు ప్రయాణించి రాముడి కథలు చెబుతూ 300పైగా ప్రదర్శనలు ఇచ్చింది. వాటి ద్వారా మొత్తంగా రూ.52 లక్షల వరకూ సేకరించింది. తాను సేకరించిన మొత్తం నగదును అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఇచ్చి తన కలను నెరవేర్చుకుంది. ఈ క్రమంలో బాలిక భవికా కేవలం రాముడి గాథను ప్రదర్శించడ మే కాకుండా 108కిపైగా వీడియోలను రికార్డు చేసి వాటిని యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసింది. ఆ వీడియోలను దేశ వ్యాప్తంగా దాదాపు లక్ష మంది వీక్షించారు. భావిక భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై ఒక పుస్తకాన్ని కూడా రాసింది. దేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపది ముర్ముని కలిసి, తాను రాసిన పుస్తకాన్ని బహుకరించింది. ద్రౌపది ముర్ముపై అమె రాసిన పుస్తకం పేరు 'సంఘూష్ సే శిఖర్ తక్'.

## తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం అడహాక్ కమిటీ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: తెలంగాణ శాఖకు అడహాక్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మేడవరపు రంగనాయకులు తెలిపారు. హైదరాబాద్ లో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సోమవారం తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ తో సహా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ముఖ్యఅతిథిగా విచ్చేసి కన్వీనర్ కో కన్వీనర్లను నియమించడం జరిగినది. అనంతరం అయన మాట్లాడుతూ తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం కు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలు, నియోజకవర్గాలు వారిగా కన్వీనర్ల ను నియమించాలని తెలియజేశారు. ఫిబ్రవరిలో రాష్ట్ర కమిటీ ఏర్పాటుచేసి, నూతన డైరీ అవిష్కరణ కార్యక్రమం పైన పలు చర్చలు జరిపినారు హైదరాబాదులో ఈ ఏడాది ఉగాది పండుగ సందర్భంగా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలను ప్రదానం చేయాలని సంఘం తీర్మానించడం జరిగినది. గత ఏడాది అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించామని, ఈ ఏడాది తెలంగాణలో నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, భరోసా నినాదాలతో ఏర్పాటు చేసిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రెండు రాష్ట్రాలలోనూ తమ కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఎంతో ఉన్నత లక్ష్యాలతో సంఘం కార్యకలాపాలు సాగిస్తోందని మేడవరపు రంగనాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం బీసీఎన్ ఛానల్ చైర్మన్, తెలంగాణ కేబుల్ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ను మేడవరపు రంగనాయకులు తో పాటు, సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని సంఘం యొక్క విధివిధానాలు, లక్ష్యాల గురించి చర్చించారు. సంఘానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని జితేందర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల నుండి సంఘ నాయకులు వారు సూచనలు సలహాలు తెలిపినారు. ఈ సమావేశంలో దద్దాల జగదీష్, కో - కన్వీనర్ లు మాలి కరుణాకర్ పటేల్, తిరుమల వెంకటేశ్వర్లు, కంచుకట్ల ప్రకాష్, గాడి పెల్లి పరమేశ్వర్, మునిగే మహేందర్, భోగి బాబు, బింగి సత్తయ్య, నామాల విశ్వేశ్వరావు, బెలిదె హరినాథ్, ఏ.ఎం.రాజిరెడ్డి, బాపట్ల కృష్ణమోహన్, కుర్లి శ్రీకాంత్ రెడ్డి, నల్ల రామకృష్ణ, జ్యోతి ప్రశాంత్, బాబురావు, నాగేంద్ర, ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే వేడుకల్లో తెలంగాణ శకటం

## మూడేళ్ల తరవాత దక్కిన అవకాశం

న్యూఢిల్లీ, : ఢిల్లీలోని కర్తవ్యపథ్ లో నిర్వహించే రిపబ్లిక్ డే వేడుకల్లో తెలంగాణ శకటాన్ని ప్రదర్శించనున్నారు. మూడేండ్ల తర్వాత తెలంగాణకు ఈ అవకాశం దక్కింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో తెలంగాణ శకటాన్ని ప్రదర్శనకు చోటు దక్కింది. మదర్ ఆఫ్ డెమోక్రసీ థీమ్‌తో శకటం రూపొందింది. ప్రజల హక్కులు, ప్రజాస్వామ్య విలువలు కాపాడే దిశగా తెలంగాణ సాయుధ పోరాటంజరిగింది. ఈ పోరాటం.. దేశ ప్రజాస్వామ పరిరక్షణలో భాగమనే చరిత్రను శకటం ద్వారా ప్రదర్శించబోతున్నది.

రాజకీయంగా బీఆర్ఎస్ నేతలకు చెక్ పెట్టే వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. దెబ్బకు దెబ్బ అన్న రీతిలో రేవంత్ రెడ్డి నిర్ణయాలు సాగుతున్నాయి. ఈ నెల రోజుల్లోనే ఎన్నో కీలకమైన విషయాల్లో వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాలనా విషయాల్లోను, రాజకీయ పరమైన అంశాల్లోను దూకుడుగానే సాగుతున్నారు. మరి కొన్ని విషయాల్లో రాజకీయంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పరామర్శించి తాను పరిణితి చెందిన రాజనీతిజ్ఞుడ్ని అనిపించేలా సీఎం రేవంత్ రాజకీయ చదరంగంలో తొలి పావును కదిపారు. అంతే కాకుండా మాజీ సీఎం ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందని, అవసరమైన చికిత్స అందించాలని ప్రకటన చేయడం ద్వారా రాజకీయ వైరుధ్యమే తప్ప వ్యక్తిగత వైరం ఏదీ కేసీర్ కు తనకు మధ్య లేదని చెప్పే ప్రయత్నం చేశారు. ఇదంతా రానున్న రోజుల్లో తాను చట్టబద్ధంగా వ్యహరిస్తానని చేప్పే ప్రయత్నం ఇది. రేవంత్ ముఖ్యమంత్రి సంతకం పూర్తి అయిన వెంటనే ముందుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ప్రగతి భవన్ కంచెలను తొలగించి తాను చెప్పిన మాటలు చేసి చూపెట్టే టైపని ఓ హెచ్చరికే పంపారు. అదే దిశగా రేవంత్ అడుగులు వెస్తున్నారు. అంతేకాకుండా ప్రజలను కలవని ముఖ్యమంత్రిగా పలు మార్లు మాజీ సీఎం కేసీఆర్ పై విమర్శల దాడి చేసిన రేవంత్ అదే ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా ప్రకటించడం ద్వారా ప్రజల ముఖ్యమంత్రి తాను అని సంకేతమిచ్చే ప్రయత్నం చేశారు. తాను ప్రగతి భవన్ లో ఉండకుండా, తనతో పాటు సీఎం పదవికి పోటీ పడిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అప్పజెప్పడం కూడా రాజకీయంగా ఓ వ్యూహమే. తాను ఉండాల్సిన భవనంలో భట్టికి కేటాయించడం ద్వారా పోటీ నేతలకు కూడా ఎంతో ప్రాధాన్యమిస్తున్నట్లుగా సీఎం రేవంత్ ఈ చర్య ద్వారా పార్టీ శ్రేణులకు సంకేతాలిచ్చే ప్రయత్నం చేశారు. సీఎం అయ్యాక తనలో కోపం అనే నరం తెగిపోయిందని మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి తన ప్రత్యర్థుల విషయంలో తరచూ చెప్పేవారు. అదే రీతిలో రేవంత్ రెడ్డి చర్యలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి అయిన కొన్ని గంటల్లోనే బీఆర్ఎస్ హయాంలో ఎన్నికైన అయా కార్పోరేషన్ చైర్మన్లు సభ్యులు రాజీనామాలు సమర్పించారు. రాజీనామాలు ఇవ్వని వారిని రేవంత్ తొలగించేలా చర్యలు తీసుకున్నారు. గులాబీ ప్రభుత్వ హయంలో కీలకంగా వ్యహరించిన ఐ.ఎ.ఎస్. ఐపీఎస్ అధికారులను లూప్ లైన్లోకి పంపి తనకు అనుకూలమైన అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించారు. గతంలో ఎవర్నీవదలేది లేదని అధికారులకు వార్నింగ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి తన హెచ్చరికలకు అనుగుణంగాననే కొద్ది మంది అధికారుల విషంయలో కఠినంగానే వ్యహరించారని చెప్పాలి. దీని ద్వారా తాను ఎవర్నీవదిలేది లేదని పాలనాపరంగా అధికార యంత్రాంగానికి తెలియజెప్పేలా నిర్ణయాలు తీసుకున్నారు. తొలి తెలంగాణ ప్రజల్లో చర్చ జరిగేలా చూశారు. కేటీఆర్, హరీశ్ రావు వంటి దూకుడుతత్వం కలిగిన నేతలకు అదే స్థాయిలో సమాధానం ఇచ్చేలా రేవంత్ వ్యూహాత్మకంగా వ్యహరించారనే చెప్పాలి. పాలనలో తనదైన మార్కు చూపించేలా జిల్లాల ఏర్పాటుపై సమీక్ష జరుపుతామని ప్రకటించారు. ఈ దిశగా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయంతో జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఉంటుందని ప్రకటించారు. అంతే కాకుండా ధరణిపై ఓ కమిటీ వేసి భూసమస్యల పరిష్కారం చేస్తామని చెప్పడం ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసిన ధరణి పోర్టల్ లోపాలమయంగా ఉన్నట్లు చెప్పే ప్రయత్నం చేశారు. ఇక ప్రధానంగా చెప్పుకోవాల్సన విషయం కాళేశ్వరం. కాళేశ్వరం ప్రాజెక్టును ప్రపంచంలోనే ఇంజనీరింగ్ అద్భుతమని బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష ప్రాచుర్యం కల్పించింది. ఇది పెద్ద లోపాల పుట్టగా అభివర్ణించడానికి రేవంత్ రెడ్డి పావులు కదపడం ప్రారంభించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని నిర్ణయించారు. ఈ మేరకు క్యాబినెట్లో తీర్మానం చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. అంతే కాకుండా విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. ఇలా పాలనాపరంగా తనదైనా మార్కు కోసం రేవంత్ ప్రయత్నిస్తోన్నట్లు అర్థమవుతోంది. అంతే కాకుండా విద్యుత్ ఒప్పందాలపై సమీక్ష, హైదరాబాద్ లో కారు రేసింగ్ నిర్వహించకుండా ఉండటం, ఆ ఒప్పందపై ఉన్నతాధికారికి నోటీసులు ఇవ్వడం అన్నీ ఇందులో భాగమే. శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ జోరుకు అడ్డుకట్టవేసిన రేవంత్ రెడ్డి రాజకీయంగా దెబ్బ కొట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లోను కారు జోరుకు బ్రేకులు వేసే దిశగా వ్యూహాలు సిద్దం చేస్తున్నట్లు రేవంత్ సన్నిహితులు చెబుతున్నారు. అయితే ఈ నెలన్నర రోజుల పాలనలో ఇప్పటికే బీఆర్ఎస్ నేతలకు చెక్ పెట్టేలా వ్యూహాలను అమలు చేస్తున్నారు. అ విషయాల్లోకి వెళ్తే.... రేవంత్ సీఎం అయ్యాక.... మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని చింతలపల్లి మండలం కేశావపురం గ్రామంలో 47 ఎకరాలు ఎస్టీలకు చెందిన భూమి కబ్జా చెసినట్లు శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో నమోదయింది. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కొద్ది మంది బీఆర్ఎస్ కార్పోరేటర్లు భూకబ్జా కేసుల్లో అరెస్ట్ అయ్యారు. ఖమ్మం కార్పోరేటర్ ఇంటిని కబ్జా చేశారన్న ఫిర్యాదు కారణంగా కలెక్టర్ కూల్చి వేయడం జరిగింది. భూపాలపల్లి జిల్లాలోని కొంపల్లిలో చెరువు శిఖం భూమి కబ్జా చేశారన్న కారణంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై కేసు నమోదైంది. కరీంగనర్ లోను ఓ వ్యక్తి తన ఇళ్లు కట్టుకోనియడంలేదని పోలీసు కేసు పెట్టడంతో.. అందులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమీప బంధువుగా పేరొందిన చీటీ రామారావు, కార్పోరేటర్ తోట రాములు అరెస్ట్ అయ్యారు. ఇలా అరెస్ట్ ల పర్వం చూస్తే హస్తం వేట మొదలయిందా అన్నట్లుగా ఉంది. రానున్న రోజుల్లో కీలకనేతలపైన కేసులు నమోదు అయ్యే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బీఆర్ఎస్ నేతలకు చెక్ పెట్టే దిశగాను, రానున్న రోజుల్లో ఆ పార్టీ దూకుడు తగ్గించేందుకు గాను ఈ కేసులు అస్త్రాలవుతాయన్నది రాజకీయ విశ్లేషకుల మాట.

ముఖ్యమంత్రిగా గెలిచిన రేవంత్ వెంటనే ఢిల్లీ పర్యటన చేపట్టారు. ఢిల్లీ అనగానే పార్టీ హైకమాండ్ ను కలుసుకోవం. కానీ అయన రాష్ట్ర ప్రయోజనాల రీత్యా అంటూ ప్రధాని మోదీని కలిశారు. అప్పుల్లో కూరుకున్న తెలంగాణాకు రుణాలు ఇవ్వాలని, తెలంగాణకు ఒక జాతీయప్రాజెక్టు ఇవ్వాలని కోరారు. దీంతో పాటు విభజన హమీల అమలు, రీజినల్ రింగ్ రోడ్ద్ అభివృద్ధి, బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ, కాజిపేటలో కోచ్ ఫ్యాక్టరీ, ఐటీఐఅర్ ప్రాజెక్టు వంటి అంశాలపై ప్రధానితో చర్చించారు. ఇప్పటి వరకు కేంద్రంతో సఖ్యత లేకపోవడం వల్ల తెలంగాణ నష్టపోయిందని, తాను ఆ తప్పు చేయను అన్న రీతిలో రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటన ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు. తొలి విదేశీ పర్యటన కూడా తెలంగాణకు పెట్టుబడులు రాబట్టేందుకు అన్నట్లు దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం లో పాల్గొన్నారు రేవంత్. పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టాలని అహ్వానిస్తున్నారు. తన ఇంగ్లీషు భాషపై విపక్షాల నుంచి విమర్శలు వస్తున్నా.... తెలంగాణ కోసమే అన్నట్లుగా తానే పారిశ్రామికవేత్తలతో చర్చిస్తూ, ఇంగ్లీషు మీడియా వాళ్లకు ఇంటర్వూలు ఇస్తూ... తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఈ పర్యటనలన్నింటిలో తెలంగాణ కోసం తాను అన్నట్లుగా సాగుతోందని అర్థమవుతోందిరేవంత్ రెడ్డి అంటే తెలంగాణ వ్యతిరేకి అన్న రీతిలో బీఆర్ఎస్ గతంలో విమర్శలు చేసేది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించే అవకాశం లేకపోయినా , తనదైన శైలిలో రేవంత్ రెడ్డి రాజకీయంగా ఎదిగారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధికార పీఠం దక్కించుకోవడంతో, తెలంగాణ అభివృద్ధి కోసం తాను ఏదైనా చేసే చక్కటి అవకాశం దక్కినట్లు భావిస్తున్నట్లు అయన సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలో తాను చేయగలిగే.. ఏ అవకాశాన్ని వదలకుండా జాగ్రత్త వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమనేతగా, ఆ తర్వాత పదేళ్లు రాష్ట్ర రథసారధిగా ఉన్న పొలిటికల్ జీనియస్ కేసీఆర్ తో రాజకీయాలు చేయాల్సి ఉంది. అషామాషీగా తాను సీఎం కాకతాళీయంగా అవలేదని రేవంత్ చెప్పే ప్రయత్నం చేస్తన్నట్లుగా కనిపిస్తోంది. అటు పార్టీలోను, పాలనలోను తన మార్కు చూపితేనే అటు బీఆర్ఎస్ చీఫ్ ను అడ్డుకోవడం, స్వంత పార్టీలో ఎవరికి అందనంత ఇమేజ్ సంపాధించుకోవడం సాధ్యమని రేవంత్ అర్థం చేసుకున్నట్లు అయన నెల రోజుల పాలనా తీరు చెప్పకనే చెబుతోంది. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గెలుపు, అ తర్వాత ఐదేళ్ల పాటు ప్రభుత్వాన్ని నడిపే సామర్థ్యంపైనే అయన రాజకీయ భవిష్యత్తు ఉండనుందనడంలో ఏలాంటి సందేహం లేదు. ఢిల్లీలోను, స్వంత పార్టీలోను, తెలంగాణ ప్రజల్లోను తన ఇమేజ్ పెంచుకునే త్రిముఖ వ్యూహంతో రేవంత్ రెడ్డి సాగుతున్నట్లు తెలుస్తోంది.

# పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయ లోపం

మొదటిపేజీ తరువాయి...

సోమవారం తెలంగాణ భవన్‌లో నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలు మొదలవుతాయన్నారు. తాము ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు.. కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఇంకెలా ఉంటుందో ఉహించుకోవాలన్నారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోందని.. అయినా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారని మండిపడ్డారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరి మీమాంస వీడాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని సూచించారు. కోమటి రెడ్డి గత నవంబర్‌లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారన్నారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డికే పంపించాలన్నారు. సాగర్ అయకట్టుకు కాంగ్రెస్ పాలనలో మొదటి సారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దాపురించిందన్నారు. కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించి తెలంగాణ జుట్టును కాంగ్రెస్ కేంద్రం చేతిలో పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాం సాగర్ చివరి అయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసంలో బయట పడిందన్నారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి మోడీ బీఆర్ఎస్‌ను కాలుస్తారట అంటూ వ్యాఖ్యలు చేశారు. మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ - బీజేపీ అక్రమ సంబంధం గురించి చెప్పాలన్నారు. అదానీని రాహుల్ దొంగ అన్నారని.. రేవంత్ దొర అంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తలే పార్టీకి కథనాయకులు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ లో నల్లగొండ నియోజకవర్గంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యకర్తల వల్లే ఇన్నేళ్ళుగా పార్టీ బలంగా ఉందన్నారు. చివరిగా నల్లగొండ రివ్యూ చేస్తున్నామని గత 16 సమావేశాల తీరు చూస్తే కార్యకర్తలే పార్టీకి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. నల్లగొండ లో ఎన్నికల ప్రచార సరళి మనకు అనుకూలంగా ఉన్నట్టే అనిపించిందన్నారు. ఎక్కడా ఓటమి పై అనుమానాలు రాలేదు కానీ ఎన్నికల ఫలితాలు మరోలా వచ్చాయన్నారు. సూర్యాపేట లో మాత్రమే గెలిచామని.. పార్టీకి ప్రభుత్వానికి సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఈ ఓటమి కి అనేక కారణాలు ఉన్నాయి .. ఈ పార్లమెంటు సన్నాహాక సమావేశాలు ఆరంభం మాత్రమేనని కేటీఆర్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజక వర్గాల సమీక్ష లు మొదలవుతాయన్నారు. సోషల్ మీడియా లో జరిగిన అసత్య ప్రచారాన్ని మనం గట్టిగా తిపి కొట్ట లేక పోయామని.. అవతలి వాళ్లు అభూత కల్పనలు ,అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. మనం ఇంకా మాట్లాడటం మొదలు పెట్టనే లేదు ..కాంగ్రెస్ వాళ్ళు ఉలికి పడుతున్నారన్నారు. కేసీఆర్ అసెంబ్లీ కి వస్తే ఇంకెలా ఉంటుందో ఉహించు కోవాలన్నారు. అధికారం లోకి వస్తామని కాంగ్రెస్ వాళ్లు కూడా కలగన లేదు .అందుకే ఇష్టమొచ్చినట్టు హామీలు గుప్పించారని విమర్శలు ఇచ్చారు. హామీలకు కాంగ్రెస్ పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తోనీది ..అయినా వదిలి పెట్టమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచేనీదుకు రేవంత్ రెడ్డి అడ్డమైన మాటలు చెప్పారు. కార్యకర్తలు ఉదాసీన వైఖరి మీమానీస వీడాలి ..ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఏం మాట్లాడారు ఇపుడేం చేస్తున్నారో ప్రజలకు విడమరచి చెప్పాలని పిలుపునిచ్చారు. కోమటి రెడ్డి గత నవనీబర్ లోనే కరెంటు బిల్లులు కట్టవద్దని చెప్పారని గుర్తు చేశారు. నల్లగొండ ప్రజలు బిల్లులు కట్టకుండా కోమటి రెడ్డి కే పంపండని సూచించారు. సాగర్ అయకట్టు కు కాంగ్రెస్ పాలన లో మొదటి సారి క్రాప్ హాలీడే ప్రకటించే దుస్థితి దాపురించిందన్నారు. కృష్ణా రివర్ బోర్డు కు ప్రాజెక్టులను అప్పగినీచి తెలంగాణ జుట్టు ను కాంగ్రెస్ కేంద్రం చేతి లో పెడుతోందని.. శ్రీ రాం సాగర్ చివరి అయకట్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండ బెడు తోందన్నారు. కరెంటు కోతలు అపుడే మొదలు అయ్యాయి .. కాంగ్రెస్ బీజేపీ అక్రమ బంధం నల్లగొండ మున్సిపాలిటీ అవిశ్వాసనీ లో బయట పడిందన్నారు. రేవంత్ భుజం మీద తుపాకీ పెట్టి మోడీ బీ అర్ ఎస్ ను కాలుస్తారట.. మైనారిటీ సోదరులకు కాంగ్రెస్ బీజేపి అక్రమ సంబంధం గురించి చెప్పాలన్నారు. రాహుల్ అదానీ ని దొంగ అన్నారు రేవంత్ దొర అంటున్నాడని విమర్శించారు. కేసీఆర్ పై ప్రజల్లో సానుభూతి వెల్లువలా ఉంది ..ఈ పరిస్థితి ని పార్లమెంటు




ఎన్నికల్లో సానుకూలంగా మలచుకోవాలన్నారు. కాంగ్రెస్ కు ఇప్పటికే అనేక వర్గాలు దూరం అయ్యాయి ..నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో సమష్టి గా పనిచేసి గెలుద్దామని కేటీ÷-ర్ పిలుపునిచ్చారు. జనవరి 3 అదిలాబాద్ తో ప్రారంభమైన సమావేశాలు నల్లగొండతో ముగిశాయి.

తొలగిస్తుంది. రాత్రిపూట పాలతో ఉడకబెట్టిన అంజీర పండ్లను తింటే శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. పాలతో అంజీరను తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.అంజీర పండ్లను పాలతో కలిపి తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అంజీర పాలు రక్తపోటును తగ్గిస్తాయి, హృదయ స్పందనను నియంత్రిస్తుంది.యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ అత్తి పండ్లలో పుష్కలంగా లభిస్తాయి. అంజీర పాలు తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా, తేమగా ఉంటుంది. అంజీర పాలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. రాత్రిపూట పాలతో అంజీర పండ్లను తీసుకుంటే మలబద్ధకం నయమవుతుంది. అంజీర పాలులో అధిక మొత్తంలో ఇనుము ఉంటుంది, ఇది రక్తహీనతను తొలగిస్తుంది.

## రేగు పండ్లతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు..



రేగు పండ్లలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా రేగు పండ్లను తింటారు. వీటితో పచ్చడి కూడా పెట్టుకుంటారు. అయుర్వేదంలో ఈ చెట్టు బెరడును ఉపయోగించి చేసే కషాయాన్ని మలబద్ధకం నివారణకు ఉపయోగిస్తారు.రేగు అకులను నూరి పండ్ల మీద రాస్తే త్వరగా నయం అవుతాయి. కడుపులో మంటను తగ్గించి జీర్ణక్రియ సక్రమంగా జరిగేలా జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి. బరువు పెరగడంలో, కండరాలకు బలాన్ని ఇవ్వటంలో, శారీరక శక్తినివ్వడంలో ఎంతగానో ఉపయోగపడతాయి. కాలేయ పనితీరు బాగా చురుకుగా ఉండటానికి చైనీయులు రేగి పండ్ల టానిక్ ని ఉపయోగిస్తారు.రక్తాన్ని శుభ్రం చేస్తుంది. ఆకలి లేమి, రక్తహీనత, నీరసం, గొంతునొప్పి వంటి సమస్యలకు ఉపశమనం కలిగిస్తుంది.

థైరాయిడ్ ఉన్నవారు ఖచ్చితమైన డైట్ ను పాటించాలని నిపుణులు చెబుతుంటారు. మరి థైరాయిడ్ ఉన్నవారు అన్నం తినొచ్చా ? తినకూడదా ? తింటే ఏమవుతుంది ? దీని గురించి నిపుణులు ఏం చెప్పారో తెలుసుకుందాం.అన్నంలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయని, షుగర్ స్థాయిలు పెరుగుతాయని చెబుతుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు అన్నం అస్సలు తినకూడదు. వైట్ రైస్ కు బదులుగా బ్రౌన్ రైస్ తినాలి. ఎందుకంటే.. బియ్యంలో ఉండే గ్లూటెన్ అనేది థైరాయిడ్ కు హానికరం. ఇది శరీరంలోని యాంటీ బాడీలను తగ్గించే ప్రొటీన్. థైరాక్సిన్ హార్మోన్ తో సమస్యలను కలిగిస్తుంది.అంతేకాదు.. బియ్యంలో కార్బోహైడ్రేట్లు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అన్నం తినడం వల్ల మెటబాలిక్ సింద్రోమ్, థైరాయిడ్, టైప్ 2 డయాబెటీస్



తో పాటు.. స్ట్రోక్ కూడా వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. థైరాయిడ్ ఉన్నవారు అన్నం ఎక్కువగా తింటే బరువు పెరుగుతారట. రోటీలో ఉండే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు బియ్యంలో తక్కువగా ఉంటాయి. అలాగే సూక్ష్మపోషకాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు వీలైనంత వరకూ వైట్ రైస్ కు దూరంగా ఉండాలి. ఒకవేళ తినాలనుకుంటే మాత్రం అన్నంలో కూర ఎక్కువగా కలుపుకోవాలి. ఇలా తింటే ప్రొటీన్ ఎక్కువగా అందుతుంది.

# మార్నింగ్ టీ బదులుగా ఇది తాగితే చాలు..
# పొట్ట తగ్గడంతో పాటు మరెన్నో లాభాలు?



చాలామందికి నిద్రలేచిన వెంటనే టీ, కాఫీలు తాగడం అలవాటు. అయితే ఎక్కువ శాతం మంది టీలు ఎక్కువగా తాగుతూ ఉంటారు. అయితే ఉదయాన్నే కాఫీ తాగడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు అని వైద్యులు ఎంత చెప్పినా కూడా వినిపించుకోకుండా అలాగే చేస్తూ ఉంటారు. దీనివల్ల క్రమంగా అనేక రకాలు అనారోగ్య సమస్యల బారిన పడుతూ ఉంటారు. అయితే మార్నింగ్ టీ తాగే అలవాటు ఉన్నవారు టీకి బదులుగా ఇప్పుడు మనం తెలుసుకోబోయే ఒక పానీయాన్ని తాగడం వల్ల ఎన్నో రకాల లాభాలను పొందవచ్చు.

ఇంతకీ ఆ పానీయం ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. వేసవికాలంతో పాటు చాలామంది సీజన్ తో సంబంధం లేకుండా కూల్ డ్రింకులు తాగుతూ ఉంటారు. సందర్భం ఏదైనా కూడా చాలామంది కూల్ డ్రింక్స్ తాగడానికి ఎక్కువగా ఇష్టపడుతూ ఉంటారు. కూల్ డ్రింక్స్ వల్ల ఎన్నో రకాల సమస్యలు వస్తాయన్న విషయం మనందరికీ తెలిసిందే. ఎక్కువగా కూల్ డ్రింక్స్ తాగుతూ ఉంటారో వారు తొందరగా బరువు పెరుగుతారు. వాస్తవానికి కూల్ డ్రింక్స్ లో షుగర్ ఎక్కువగా ఉంటుంది. షుగర్ తో పాటు గ్యాస్ కూడా ఉంటుంది. కాబట్టి వీటిని బదులుగా నిమ్మకాయ చూసిన తీసుకో వడం ఆరోగ్యానికి చాలా మంచిది. నిమ్మకాయలు విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఒక నిమ్మకాయని పూర్తిగా మనం తీసుకుంటే 18.6 విటమిన్ సి మనకు లభిస్తుంది. ఈ నిమ్మకాయ జ్యూస్ తాగడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. శరీరానికి కావాల్సిన ఎనర్జీ కూడా లభిస్తుంది. కాబట్టి నిత్యం ఉదయాన్నే పరగడుపున నిమ్మరసం తాగితే అధిక బరువుకు చెక్ పెట్టవచ్చు. అలాగే తొందరగా బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది. ప్రతిరోజు ఉదయాన్నే నీళ్లలో నిమ్మరసాన్ని కలుపుకొని తాగటం అలవాటు చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కలగడంతో పాటు ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టవచ్చు.



చలికాలం రాగానే మనం తినే తిండి నుంచి బట్టల వరకు అన్నీ మారిపోతాయి. ఈ సీజన్‌లో ప్రజలు తరచుగా చలి నుండి తమను తాము రక్షించుకోవడానికి ప్రయత్నిస్తారు. చలికాలం వచ్చిందంటే మార్కెట్‌లో ఎక్కడ చూసినా ఎర్రటి క్యారెట్లే దర్శనమిస్తున్నాయి. బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండే క్యారెట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడు తుంది. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీవక్రియ ప్రక్రియను మెరుగుపరుస్తుందిఅయిన ప్పటికీ బలహీనమైన రోగనిరోధక శక్తి కారణంగా సులభంగా వైరల్ ఇన్ఫెక్షన్లకు గురవుతారు. ఈ సీజన్‌లో ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో కొన్ని ఆహారాలను చేర్చుకోవడం చాలా ముఖ్యం. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయ పడు తుంది. ఈ సీజన్‌లో అలాంటి కూరగాయలు మార్కెట్లో లభిస్తాయి. అవి మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. రూట్ వెజిటేబుల్స్ అంటే వేరు కూరగాయలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి మంచి మూలం. ఈ సీజన్‌లో ఇటువంటి అనేక రూ ట్ వెజిటేబుల్స్ అందుబాటులో ఉంటాయి. ఇవి మిమ్మల్ని ఆరోగ్యం గా ఉంచడంలో సహాయపడతాయి. రూట్ వెజిటేబుల్స్ ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శీతాకాలంలో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. చలికాలం వచ్చిందం టే మార్కెట్‌లో ఎక్కడ చూసినా ఎర్రటి క్యారెట్లే దర్శనమిస్తున్నాయి. బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండే క్యారెట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడు తుంది. ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీవక్రియ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. చలికాలంలో అల్లంను ఆహారంలో చేర్చుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండే వివిధ పోషకాలు జీవక్రియను ప్రోత్సహి స్తాయి. జింజెరాల్, షోగోల్ వంటి దాని సమ్మేళనాలు జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. అదనంగా దాని థర్మోజెనిక్ స్వభావం శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. తద్వారా జీవక్రియ కార్యకలాపాలను పెంచుతుంది.

# నిబంధనల ప్రకారమే చెల్లింపులు



హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: ఫార్ములా-ఇ కార్ రేసింగ్ చెల్లింపుల వ్యవహారంలో తన తప్పు లేదని సీనియర్ ఐఏఎస్ అధికారి వివరణ ఇచ్చారు. ఈ కార్ రేసింగ్ సంస్థతో ఒప్పందంపై ఖజానాకు నష్టం వాటిల్లడంపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోకు సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ వివరణ ఇచ్చారు.రేసింగ్ సంస్థకు చెల్లింపుల విషయంలో నిబంధనల మేరకే తాను వ్యవహరించానని, ప్రభుత్వ ఆదేశాలనుఅమలు చేసినట్లు అర్వింద్ కుమార్ వివరణ ఇచ్చారు. ఫార్ములా-ఇ కార్ రేసింగ్‌కు సంబంధించిన ఒప్పందాల ప్రక్రియ అంతా సజావుగానే జరిగిందని, దానికి అనుగుణంగా రూ.55 కోట్ల చెల్లింపులు జరిగాయని వివరణలో పేర్కొన్నారు.ఫార్ములా-ఇ రేస్‌కు సంబంధించిన తొమ్మిది అంశాలపై వివరణ కోరుతూ ఈ నెల ఆరో తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి.. అర్వింద్ కుమార్‌కు సంజాయిషీ నోటీసులు జారీ చేశారు. ఒక్కో అంశంపై అర్వింద్‌కుమార్ సమగ్రంగా వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది.ప్రభుత్వ అనుమతులు లేకుండానే తెలంగాణలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో నిబధంనలకు విరుద్ధంగా నిధులు విడుదల చేసిన వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారికి రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. క్యాబినెట్ అనుమతి, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా రూ.54కోట్ల విడుదల చేశారనే అభియోగాలపై వారం రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించింది.హెచ్ఎండిఏ కమిషనర్‌గా వ్యవహరించిన అరవింద్ కుమార్ నిబంధనలకు విరుద్ధంగా నిధుల విడుదల చేసి ఉల్లంఘనలకు పాల్పడ్డారని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత 2023 అక్టోబర్30వ తేదీన ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండానే ఈ రేసింగ్ ప్రాజెక్టుకు నిధుల్ని విడుదల చేశారు. కొత్త ప్రాజెక్టులకు నిధుల విడుదల చేయడంపై ఖచ్చితంగా నిబంధనలు పాటించాల్సి ఉన్నా క్యాబినెట్ ఆమోదం లేకుండా, ఆర్థికశాఖ అనుమతులు లేకుండానే హైదరాబాద్‌లో పార్ములా-ఈ రేస్ పోటీలను నిర్వహించేందుకు హెచ్ఎండీఏ ఒప్పందం కుదుర్చుకోవడం చర్చనీయాంశంగా మారింది.పోటీల నిర్వహణ కోసం రూ. 54 కోట్లు ముందస్తుగా చెల్లించారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఒప్పందాన్ని అతిక్రమించి రేస్ రద్దు చేసినందుకు మున్సిపల్ శాఖకు లీగల్ నోటీసులు ఇస్తామంటూ ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆటోమొబైల్స్ (ఎస్ఐఏ) ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై దృష్టిసారించింది. ఈ క్రమంలో నిధుల విడుదల అంశం వెలుగులోకి వచ్చిందికార్ రేసింగ్ నిర్వహణపై ఒప్పందం, నిధుల విడుదల విషయంలో నిబంధ నలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రత్యేక కార్యదర్శి అరవింద్‌కుమార్‌కు చీఫ్ సెక్రటరీ నోటీసులు జారీ చేశారు. ఫార్ములా ఈ రేసింగ్ పోటీల నిర్వహణపై ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు తీసుకోకుండానే నిర్ణయాలు తీసుకున్నారని సిఎస్ ఉత్తర్వులో పేర్కొన్నారు. హెచ్ఎండిఏ నుంచి బిల్లుల రూపంలో రూ.46కోట్లు పన్నుల రూపంలో మరో 9 కోట్లను చెల్లించడానికి కారణాలు ఏమిటన్నది తెలపాలని సిఎస్ ఆదేశించారుగత ఏడాది ఫిబ్రవరి-11న హైదరాబాద్లో జరిగిన సీజన్-9 పార్ములా-ఈ రేస్ నిర్వహణకు రూ.200 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో ఈవెంట్ నిర్వాహక సంస్థలైన గ్రీన్‌కో రూ.150కోట్లు, హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ.30కోట్లు ఖర్చుచేశాయి. రహదారులు, ఇతర మౌలిక వసతులకు హెచ్ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఏడాది తలపెట్టిన ఫార్ములా-ఈ 10వ సీజన్ ఈవెంట్కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉండాల్సి ఉంది. ఖర్చు మొత్తం ప్రైవేటు సంస్థలైన గ్రీన్ కో ఫార్ములా ఈ సంస్థ భరించాల్సి ఉంది.

## అయోధ్య ప్రతిష్టకు హాజరైన ఇమాం

అయోధ్య, : అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో మత సామరస్యం వెల్లివిరిసింది. ఏ రాముడి గుడి కోసం అయితే పోరాటం జరిగిందో.. అదే గడ్డంపై ఇప్పుడు మతాలన్నీ వెనక్కి వెళ్లి.. మానవత్వం ఫరిడవిల్లింది. రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠను స్వాగతిస్తున్నారు ముస్లిం మత పెద్దలు. అంతేకాదు.. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొని, పులకించిపోయారు. అందుకే దీనిని నవ భారతదేశ ముఖం అని పేర్కొనడం జరుగుతోంది. సోమవారం అయోధ్యలో జరిగిన రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ డాక్టర్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ సాదువుతో కలిసి ఆయన వీడియాతో మాట్లాడారు. 'ఇది నవ భారతదేశం ముఖచిత్రం. మన అతిపెద్ద మతం మానవత్వం. మనకు దేశమే ఫస్ట్' అని ఇల్యాసీ పేర్కొన్నారు. కాగా, ఈ వీడియోను చూసి సోషల్ మీడియాలో నెటిజన్లు 'నేడు గర్వంగా ఉంది' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సీన్‌ను చూస్తుంటే నిజంగా రామరాజ్యం ఇలాగే ఉండేదేమో అని పేర్కొంటున్నారు. నటుడు జాకీష్రాఫ్ తదితరులు కూడా హాజరయ్యారు.

# అంగన్‌వాడీల తొలగింపునకు ఆదేశాలు



### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కార్మిక సంఘాలు
### 24న ఎపి బందుకు పిలుపునిచ్చిన నేతలు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: అంగన్వాడీల ఆందోళనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ అయ్యింది.. విధుల్లో చేరని అంగన్వాడీలను తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది.. విధుల్లో చేరని అంగన్వాడీలపై చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సీఎస్ జవహర్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. దీంత పలు జిల్లాల నుంచి కలెక్టర్లు.. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను విధుల నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకునే దిశగా చర్యలకు ఉపక్రమించనున్నారు కలెక్టర్లు. సుదీర్ఘకాలంగా ఉద్యమం చేస్తున్న అంగన్వాడీలు.. వివిధ రూపాల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే, వీరిపై సీరియస్ అయిన ప్రభుత్వం ఎస్మా ప్రయోగించింది.. అయినా వారు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా.. ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ బంద్‌కు ఏపీ ట్రేడ్ యూనియన్లు పిలుపునిచ్చాయి. ఈ నెల 24 తేదీన అందరూ బంద్ పాటించాలని ట్రేడ్ యూనియర్లు పిలుపునిచ్చాయి. పోరాడుతున్న అంగన్వాడి టీచర్లు, ఆయాలకు మద్దతుగా ఈ పిలుపునిచ్చారు. వైసీపీ మినహా రాజకీయ పార్టీలన్నీ బంద్‌కు మద్దతు ఇచ్చేఅవకాశాలు ఉన్నాయి. ఈ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు , టీఎన్టియుసి , ఐ.ఎన్. టి.యు.సి నేతలు పిలుపునిచ్చారు. ఒక లక్షా ఐదువేల మంది అంగన్వాడీ మహిళ శ్రామికుల జీతభత్యాలు, పనిభారలు తదితర సమస్యలపై సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడీ సంఘాల ఆధ్వర్యంలో గత 42 రోజులుగా సమ్మె జరుగుతున్నది. వారి డిమాండ్లకు మద్దతుగా ప్రజలనుండి సేకరించిన కోటి సంతకాలను జగన్ కి సమర్పించడానికి విజయవాడ వస్తున్న అంగన్వాడీలపై పాశవికంగా పోలీసులతో దాడి చేయించారన ట్రేడ్ యూనియన్ నేతలు ఆరోపించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం అత్యంత నిరంకుశమైనదన్నారు. నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న దీక్షా శిబిరంపై తెల్లవారుజామున 3 గంటలకు నిరాహారదీక్ష శిబిరాన్ని కూల్చాయి. దీక్షలు చేస్తున్న నాయకులను దూరప్రాంతాలకు తరలించి నిర్బందించారు. వారి ఆరోగ్యాన్నికూడా పట్టించుకోలేదు. కరెంటు తీసివేసి ఆడవాళ్ళను కూడా మగ పోలీసులే అరెస్టులు నిర్వహించి అరగంట పాటు యుద్ధభూమిని తలపించారు. దీక్షలకు మద్దతుగా పాల్గొన్న సుమారు 2 వేల మంది అరెస్టుచేసి మచిలీపట్నం, నూజివీడు తదితర సుదూర ప్రాంతాలకు తరలించారు. లక్ష మందికి పైగా అంగన్వాడీలు చాలీచాలని జీతాలతో జీవిస్తున్న మహిళా కార్మికులపట్ల రాష్ట్ర ప్రభుత్వ పాశవిక విధానానికి వ్యతిరేకంగా, బాధిత అంగన్వాడిలకు సంఘీభావంగా రాష్ట్ర బంద్ చేయడం అవసరమని రాష్ట్ర అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు భావించాయి. అంగన్వాడీ ఆయాలు, టీచర్లు నెలన్నరగా ఆందోళనలు చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. అయితే ఆందోళనల్లో భాగంగా ఛలో విజయవాడకు పిలుపునిచ్చారు.. విజయవాడలో దీక్ష చేస్తున్నవారి దీక్షలు భగ్నం చేసిన పోలీసులు వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.. ఇక, వివిధ జిల్లాల నుంచి విజయవాడకు తరలివస్తున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు పోలీసులు. కొత్త అంగన్వాడీల భర్తీకి ఈ నెల 25న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు ప్రకటించారు.. ఆ తర్వాత ఈ నెల 26వ తేదీ నుంచి సచివాలయాల ద్వారా ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తామని చెబుతున్నారు.

## పూలే విగ్రహ ఏర్పాటుకు అభ్యంతరం ఎందుకు మంత్రి పొన్నంకు కవిత సవాల్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని రాజకీయాలకు అతీతంగా కోరుతుంటే మీరు ఎందుకు రాజకీయ రంగు పులుముతున్నారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎక్స్ వేదికగా కల్వకుంట్ల కవిత గట్టి కౌంటర్ ఇచ్చారు. భారత జాగృతి సంస్థ కోరడమే మీకు అభ్యంతరమా లేక అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయడమే మీకు అభ్యంతరమా.. అసెంబ్లీలో బడుగులకు స్థానం ఇవ్వరా స్ఫూర్తిదాయక వీరులకు మీరిచ్చే గౌరవం ఇదేనా అంటూ కవిత ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే జాగృతి సంస్థ ద్వారా పోరాటం చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు కోసం రాజకీయాలకు అతీతంగా మరో పోరాటాన్ని సాగిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో రాజకీయాల కోసం, సనీకుచిత మనస్తత్వంతో, ఈ మహా కార్యాన్ని అవహేళన చేయరని ఆశిస్తున్నానని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే మహోన్నతుడు, అణగారిన ప్రజల్లో చైతన్యం నింపిన మహా మనిషి అని.. అందుకే ఈ ఏడాది ఏప్రిల్ 11వ తేదీ నాటికి పూలే విగ్రహాన్ని తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని భారత జాగృతి తరుపునే కాకుండా.. యావత్ తెలంగాణ ప్రజల తరుపున వినమ్రంగా మరోసారి కోరుతున్నానని కవిత తెలిపారు.




హైదరాబాద్, హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: తెలంగాణ రాష్ట్ర బీజేపీలో అప్పుడే ఎంపీ టికెట్ల కో సం నేతల మధ్య లొల్లి మొదలైంది. కరీంనగర్, మహబూబ్ ననగర్, మల్కాజ్గిరి, జహీరాబాద్ , చేవెళ్ల నియోజకవర్గాల్లో నేతల మధ్య పోటీ నెలకొన్నది. కరీంనగర్లో సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్‌కు తిరిగి టికెట్ ఇవ్వద్దంటూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి గతంలో సన్నిహితుడనే ముద్రపడ్డ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, అ నియోజకవర్గానికి చెందిన మరో సీనియర్ నేత సుగుణాకర్ రావుతో పాటు స్థానిక నేతలు కొందరు ఇటీవల ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి సంజయ్ ఓడిపోయినందున తిరిగి పార్లమెంట్ టికెట్ అయనకు ఇవ్వొద్దనేది అక్కడి అసమ్మతి నేతల డిమాండ్. ఇక్కడి నుంచి పోటీకి ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయిన రాష్ట్ర బీజేపీలోని ఓ కీలక నేత ప్రయ త్నాలు ప్రారంభించారు. మల్కాజిగిరి టికెట్ కోసం నేతల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. పార్టీ మధ్య ప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి మురళీధర్ రావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, బీసీ నేత తూళ్ల వీరేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్.. ఇలా ఎవరికి వారే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈసారి ఇక్కడి నుంచి పోటీ చేసేది నేనే.. అంటూ ఎవరికి వారు ప్రచారం చేసుకోవడంతో క్యాడర్లో అయోమయం ఆసక్తికరంగా మారింది. ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మిగతా వారు అసంతృప్తికి గురవుతారు. మహబూబ్ నగర్ సీటుపై కూడా తెలంగాణ పార్టీలో గా చర్చ సా గుతోంది. ఇక్కడి నుంచి పోటీకి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ జితేం దర్ రెడ్డి నువ్వా నేనా అన్నట్లుగా ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. 2019లో ఎన్నికలకు ముందు బీజేపీలో చేరిన అమె ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. కమలం పార్టీ గుర్తు కింది స్థాయి వరకు వెళ్లకపోవడంతోనే తాను ఓటమి పాలయ్యాయని అరుణ చెబుతు న్నారు. అయితేఇప్పుడుమళ్లీ ఎంపీగాపోటీ చేసేందుకు రెడీ అవుతు న్నారు డీకే అరుణ. ఇదిలాఉండగా.. గతంలో బీజేపీ, ఖీూ నుంచి జితేందర్ రెడ్డి ఎంపీగా పనిచేశారు. ఈసారి జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో తనకే ఎంపీ టికెట్ వస్తుందని అయన అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి బీసీలకు అవకాశం ఇవ్వాలని కల్వకుర్తి అచారి పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. కల్వకుర్తి నుంచి అచారి బీజేపీ ఎమ్మెల్యేగా అరుసార్లు పోటీచేశారు. అయితే ఈసారి ఎంపీ టికెట్ ఇవ్వాలని అయన బీజేపీ పెద్దలను కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే మహబూబ్‌నగర్ నుంచి ఎవరికి బీజేపీ ఎంపీ టికెట్‌దక్కుతుందనేది స్థానికంగా అసక్తి నెలకొంది.తెలంగాణలోని చేవెళ్ల పార్లమెంట్ టికెట్ కోసం నేతల లాబీయింగ్ అనే అంశం చర్చనీయాంశమవుతోంది. ఎవరెవర్ని లాబియింగ్స్ చేసినా కూడా చేవేళ్ల నుంచి బీజేపీ టికెట్ తనకే దక్కుతుందని కొండా విశ్వేశ్వర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అయితే 2014లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన కొండ విశ్వేశ్వర రెడ్డి ఎంపీగా గెలుపొందారు. అ తర్వాత జరిగిన పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు కొండా 2014లో టీడీపీ-బీజేపీ చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేసిన వీరేందర్ గౌడ్ మూడో స్థానంలో నిలిచారు. మల్కాజిగిరి లేదా చేవెళ్లే సీట్లలో ఒకటి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి బీజేపీలో ఈసారి పోటీ పెరిగింది. ఒకప్పుడు బీజేపీలో ఎమ్మెల్యే, ఎంపీ క్యాండిడేట్ల కోసం వెతకాల్సిన పరిస్థితి ఉంటే.. ఇప్పుడు క్యాండిడేట్లు పెరిగి టికెట్ కోసం పోటీ పడుతున్నారు. ఆదిలాబాద్ చరిత్రలోనే 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మొదటిసారి ఎంపీ సీటు గెలిచిన బీజేపీ.. ఆ సీటు దక్కించుకునేం దుకు వ్యూహాలు రచిస్తోంది. ప్రస్తుతం ఆదిలాబాద్ నుంచి ప్రాతిని ధ్యం వహిస్తున్న ఎంపీ సోయం బాపురావు మరోసారి పోటీ చేయాలని అశిస్తుండగా, మరికొందరు లీడర్లు టికెట్ కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్తో పాటు భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేశ్ బాబు పేర్లు సైతం వినిపిస్తు న్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నుంచి ముథోల్ ఎమ్మెల్యే టికెట్ అశించిన రమేశ్బాబు అది రాకపోవడంతో బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే రామరావు పటేల్, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మద్దతుతో ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.జహీరాబాద్ సీటుపై కూడా బీజేపీలో పోటీ తీవ్రంగానే ఉంది. ఇక్కడి నుంచి పోటీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అసక్తి చూపిస్తున్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది. అయితే బీజేపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అలె భాస్కర్ కూడా తాను పోటీ చేస్తానని బహిరంగంగానే ప్రకటించారు. ఇక్కడ లింగాయత్ సామాజిక వర్గం ఓట్లు పెద్ద సంఖ్యలో ఉండటంతో అ వర్గానికి చెందిన నేత ఒకరు పోటీకి అసక్తి చూపడంతో టికెట్ ఎవరికి దక్కనుందనే చర్చ పార్టీలో సాగుతోంది. ఇక మెదక్ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీకి సిద్ధంగా ఉన్నారు.మరో సీనియర్ నేత కూడా పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎవరికి టిక్కెట్లు లభిస్తాయో కానీ మిగతా వారు సహకరిస్తారా లేదా అన్నది సస్పెన్స్ గా మారుతోంది.

గత కొన్ని రోజులలుగా ఇటువంటి నీచ దుశ్చర్యలకు, కుట్రలకు బీజేపీ పదే పదే పాల్పడుతోందని ఆరోపించారు. ఈ తరహా చర్యలకు స్వస్తి పలకాలని అమె సూచించారు. రాహుల్ గాంధీ యాత్రపై చేసిన దాడికి నిరసన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం సాయంత్రం రాష్ట్ర; జిల్లా కేంద్రాల్లోని మహాత్మాగాంధీ విగ్రహాల వద్ద భైఠాయించి మౌన దీక్షలు చేపట్టాలని షర్మిల పిలుపునిచ్చారు. ఈ సిగ్గుమాలిన చర్యలకు నిరసనలతో తగిన బుద్ధి చెప్పాలని అమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోపాటు అనుబంధ సంఘాల అధ్వర్యంలో నిరసన చేపట్టాలని అమె పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ జోడో యాత్రతో బీజేపీ అగ్ర నాయకులకు నిద్ర కరువైందనడానికి ఈ తరహా దాడులే నిదర్శనమని షర్మిల పేర్కొన్నారు. సిగ్గుమాలిన రెచ్చగొట్టే చర్యలను పురికొల్పడంలో అశ్చర్యం లేదని, దేశం ఐక్యత, ప్రజా శ్రేయస్సు కోసం చేసే ఈ పోరాటం బెదిరింపులకు లొంగదని షర్మిల స్పష్టం చేశారు. ఈ సిగ్గుమాలిన దాడులు తమ ధైర్యాన్ని, స్ఫూర్తిని దెబ్బతీయలేవని షర్మిల ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత శ్రేణుల్లో ఉత్సాహం వ్యక్తమవుతోంది. అగ్ర నాయకుడు చేస్తున్న పాదయాత్రపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే షర్మిల స్పందించిన తీరు పట్ల అ పార్టీ నాయకులు అనందాన్ని వ్యక్తం చేశారు. ఇదే అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో ముందుకు వెళితే బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అవతరించడం ఖాయంగా పార్టీ ముఖ్య నాయకులు భావిస్తున్నారు. షర్మిల నోటి నుంచి వస్తున్న పదునైన విమర్శలు పార్టీకి మైలేజ్‌ను తీసుకువస్తాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకున్న కొన్ని గంటల్లోనే రాహుల్ గాంధీ పాదయాత్రపై దాడిని నిరసిస్తూ మౌనదీక్షలకు పిలుపునిచ్చిన షర్మిల.. తన పోరాటాన్ని ప్రారంభించారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు.

హిందూ టైగర్, శివసేన పార్టీ వ్యవస్థాపకుడు, మరాఠీల ఆరాధ్యదైవం

# బాల్ థాకరే

## -నేడు ఆయన జయంతి




యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: బాల్ థాకరే జనవరి 23, 1926లో పూనేలో జన్మించాడు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు మహారాష్ట్ర రాజకీయాలలో కాకుండా దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన విలక్షణ వ్యక్తి బాల్ థాకరే. 1950లలో రాజకీయ వ్యంగచిత్రకారుడిగా (కార్టూనిస్టుగా) జీవనం ప్రారంభించిన థాకరే 1960 నాటికి సొంత రాజకీయ వారపత్రికను ప్రారంభించాడు. ముంబాయిలో మహారాష్ట్రేతరుల అధిపత్యాన్ని సహించక వారికి వ్యతిరేకంగా కార్టూన్లు వేసేవాడు. అ తర్వాత మరాఠా ప్రజల హక్కుల సాధనకై పోరాటం చేయడానికి 1966లో శివసేన పార్టీకి ఏర్పాటుచేశాడు. "మహారాష్ట్ర మహారాష్ట్రీయులకే' అనే ఉద్యమంలో భాగంగా ముంబాయిని వదిలిపోవాలని ప్రవాసులను హెచ్చరించాడు. హిందుత్వను, హిందూ జాతీయవాదాన్ని కూడా బలపర్చాడు. జాతీయ రాజకీయాలలో భారతీయ జనతా పార్టీతో జతకట్టి కీలక పాత్ర వహించాడు. శివసేన పార్టీ స్థాపించిననూ 1995లో మహారాష్ట్రలో అ పార్టీ అధికారంలోకి వచ్చిననూ బాల్ థాకరే మాత్రం ప్రత్యక్ష రాజకీయాలలోకి రాలేదు, ఎన్నికలలో పోటీచేయలేదు. పార్టీ అధినేతగానే ఉంటూ పార్టీని నడిపించాడు. వివాదాస్పద వ్యాఖ్యలు చేయడానికి కూడా వెనుకంజ వేయలేదు. 86 ఏళ్ళ వయస్సులో నవంబర్ 17, 2012న ముంబాయిలోని తన నివాసం మాతోశ్రీలో మరణించాడు.థాకరే స్థాపించిన అంగ్ల పత్రిక సామ్నా, హిందీ పత్రిక దోపహార్ సామ్నాలు సంతాపం ప్రకటించాయి. జాకెట్ పేజీలు, కవర్ పేజీలు కూడా పూర్తి నలుపులో ప్రచురించి అ పత్రికలు తమ విచారాన్ని వ్యక్తం చేశాయి. రెండు కవర్ పేజీలు పూర్తి నలుపు రంగులో ప్రచురించడం పత్రిక చరిత్రలో ఇదే తొలిసారి. శివసేన అధినేత బాల్ థాకరే మృతదేహానికి సాయంత్రం అరు గంటలకు (నవంబర్ 17) దహన సంస్కారాలు జరిగినవి. సందర్శన కోసం శివాజీ పార్కులో థాకరే మృతదేహాన్ని ఉంచారు. అభిమానుల తాకిడితో శివాజీ పార్కు కిక్కిరిసి పోయింది. ముంబయి రోడ్లు కూడా జనసంద్రమయ్యాయి. 1966లో శివసేన అవిర్భావం సందర్భంగా సరిగ్గా బాల్ ఠాక్రే ప్రసంగించిన చోటే అయన చితిని ఏర్పాటు చేశారు. దసరా ఉత్సవాల్లో కూడా ఠాక్రే ఇక్కడి నుంచే ప్రసంగించేవారు. ముంబై పోలీసులు 21 తుపాకులు పేల్చి గౌరవ వందనం సమర్పించారు. ఠాక్రే భౌతికకాయం వద్ద మహారాష్ట్ర గవర్నర్ కె.శంకరనారాయణన్, ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్ పుష్పగుచ్ఛాలుంచి నివాళి అర్పించారు. ఎలాంటి అధికార పదవీ చేపట్టని ఠాక్రేకు పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం విశేషం. మహారాష్ట్ర ప్రజలను కొన్ని దశాబ్దాల పాటు ప్రభావితం చేసినందుకు గౌరవంగా ప్రభుత్వం అధికార లాంఛనాలతో ఠాక్రేకు వీడ్కోలు పలికింది. గతంలో ఎన్నడూ బహిరంగ అంత్యక్రియలు జరగని శివాజీ పార్కులో ఠాక్రే అంత్యక్రియలకు అనుమతిచ్చింది. ముంబైలో 1920లో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అంత్యక్రియల తర్వాత బహిరంగ అంత్యక్రియలు జరగడం ఇదే తొలిసారి! శివాజీ పార్కుకు భారతీయ జనతా పార్టీ జాతీయ నేతలు లాల్ కృష్ణ అద్వానీ, అధ్యక్షుడు నితిన్ గడ్కరీ, అరుణ్ జైట్లీ, సుష్మా స్వరాజ్, మేనకా గాంధీ తదితరులు చేరుకున్నారు. 20 లక్షల మందికి పైగా పాల్గొన్న ఠాక్రే అంతిమయాత్ర, అంత్యక్రియలు జనసంద్రాన్ని తలపించింది. గత ఐదు దశాబ్దాల కాలంలో దేశంలో ఒక నేత అంత్యక్రియల్లో ఇంతమంది పాల్గొనడం ఇదే తొలిసారి అని భావిస్తున్నారు.

## అయోధ్యకు పారిశ్రామికవేత్తల రాక

అయోధ్య, : అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు తరలివచ్చారు. కార్యక్రమానికి శ్రీరామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అహ్వానాలు అందజేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇందులో పారిశ్రామికవేత్తలు సైతం ఉన్నారు. సోమవారం జరిగిన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు మెరిశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ, అయన సతీమణి నీతా అంబానీ, అకాశ్ అంబానీ, అతని భార్య శ్లోకా మెహతా అంబానీ, అనిల్ అంబానీ సైతం హాజరయ్యారు. ముకేశ్ అంబానీ కూతురు ఇషా అంబానీ అమె భర్త అనంద్ పిరమల్‌తో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇషా మాట్లాడుతూ తమకు అత్యంత పవిత్రమైన రోజుల్లో ఇది ఒకటి అని, అయోధ్యకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. బిర్లా గ్రూప్‌నకు చెందిన కుమార్ మంగళం బిర్లాతో పాటు అనన్య బిర్లా సైతం వేడుకకు హాజరయ్యారు. వేదాంత గ్రూపునకు చెందిన అనిల్ అగర్వాల్, రేమండ్ గ్రూప్ అధినేత అనిల్ సింఘానియా, భారతీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకుడు, చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్ రామమందిరం రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠలో పాల్గొన్నారు.

## కోరుమానుపల్లె గ్రామ సమీపంలో వైభవంగా శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట...

కొలిమిగుండ్ల,యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: కొలిమిగుండ్ల మండలంలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన పట్టాభిరామ అలయంలో ఏకశిలా శ్రీరాముని విగ్రహాన్ని సోమవారం నాడు వైభవంగా ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అలయ కమిటీ అధ్యక్షులు ఇటిక్యాల బాలిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కొండయ్య గౌడ్ ఇంకా తదితర గ్రామాల పెద్దల అధ్వర్యంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తజన సందోహం మధ్య ఘనంగా ప్రతిష్టించారు. ముందుగా ఏకశిలా విగ్రహాన్ని క్రేన్ సహాయంతో అలయంలో శ్రీరాముని విగ్రహాన్ని ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల బాలిరెడ్డి, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కొండయ్య గౌడ్, తిమ్మనాయునిపేట కృష్ణయ్య, కుమార్, భూపాల్ రెడ్డి, ఇంకా తదితర గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# టీడీపీ గూటికి పార్థసారధి

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: కృష్ణా జిల్లాలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా అధికార వైసీపీలో నేతలు పక్క చూపులు చూస్తున్నారు. టిక్కెట్లు దక్కని వారు పక్క పార్టీలోకి వెళ్లాలని డిసైడ్ అవుతున్నారు. ఇప్పటికే పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి టిడిపిలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 21న చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. అయితే అయన ఒక్కరే వస్తారా? లేకుంటే ఒకరిద్దరు ఎమ్మెల్యేలను తన వెంట తెస్తారా? అన్న చర్చ బలంగా జరుగుతోంది.కొలుసు పార్థసారధి సీనియర్ నేత. రాజశేఖర్ రెడ్డి హయాంలో కూడా మంత్రిగా వ్యవహరించారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన అయన స్వతంత్రంగా వ్యవహరిస్తారు అన్న పేరు ఉంది. అందుకే పార్థసారధిని క్యాబినెట్ లోకి తీసుకో లేదు. అప్పటి నుంచి ఆయన అసంతృప్తి గానే ఉన్నా.. పార్టీలో సర్దుకొని ముందుకు సాగారు. కానీ ఇప్పుడు టిక్కెట్ నిరాకరించడం తో మనస్తాపానికి గుర య్యారు. అయన స్థానంలో మంత్రి జోగి రమేష్ కు బాధ్యతలు అప్పగిం చడానికి జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే టిడిపిలో చేరి జగన్ అహంకారానికి గట్టి దెబ్బ కొట్టాలని భావిస్తున్నారు. తాను ఒక్కడినే కా కుండా.. వీలైనంత ఎక్కువమం దిని టిడిపిలోకి తీసుకెళ్లాలని భావిస్తు న్నారు. అదిశగా ప్రయత్నాలు చేస్తున్నారుఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పులుసు పార్థసారధిని కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. వైసిపి అవిర్భావం నుంచి కృష్ణమూర్తి పని చేస్తున్నారు. అయనకు సరైన గుర్తింపు లభించలేదు. ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రిని చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. కానీ అది అమలు చేయలేకపోయారు. టీటీడీ చైర్మన్ గా కూడా కృష్ణమూర్తి పేరు వినిపించింది. అటు రాజ్యసభ సీటు కూడా కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ ఎమ్మెల్సీ ఇచ్చి చేతులు దులుపు కున్నారు. కృష్ణమూర్తి మాత్రం తనకు గురజాల టిక్కెట్ ఇవ్వాలని కోరుతు న్నారు. కానీ జగన్ నుంచి సానుకూల స్పందన రాలేదు. అటు టిడిపిలో చేరాలని నిర్ణయించుకున్న కొలుసు పార్థసారధిని కృష్ణమూర్తి కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. టికెట్ ఇవ్వకుంటే మాత్రం పార్టీ మారేం దుకుసిద్ధంగా ఉ న్నట్లుజంగా కృష్ణమూర్తి సంకేతాలు ఇస్తున్నారు. మరోవై పు ఏలూరు జిల్లా చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా సైతం వీరిని కలవడం విశేషం. ఈయన కూడా వైసీపీలో టికెట్ దక్కలేదు. అయితే ఈ పరిణా మాలు చూస్తుంటే పార్థసారథి పెద్ద నెట్వర్క్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. వైసీపీలోని అసంతృప్తవాదులను టిడిపిలోకి తీసుకెళ్లేందుకు పెద్ద ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# నేడు ఉరవకొండలో సిఎం జగన్ పర్యటన

### డ్వాక్రా మహిళల ఖాతాల్లో నగదు జమ
### సిఎం రాక సందర్భంగా భారీగా బందోబస్తు

అనంతపురం,యదార్థవాది ప్రతినిధి, జనవరి 22: ఏపీలో డ్వాక్రా మహిళలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి శుభవార్త అందించారు. వైఎస్సార్ అసరా కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొని డ్వాక్రా సంఘాల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ చేయనున్నారు. సీఎం వైఎస్ జగన్ మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండలో పర్యటించనున్నారు. వైఎస్సార్ అసరా నాలుగో విడత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించి.. కంప్యూటర్ బటన్ నొక్కి డ్వాక్రా సంఘాల నగదు జమ చేయనున్నారు. ప్రభుత్వం ఇదివరకే వైఎస్సార్ అసరా కింద మూడు విడతల్లో రూ.19,175.97 కోట్లు డ్వాక్రా మహిళలకు అందించింది. నాలుగో విడత కిందట రూ.6,394.83 కోట్ల మొత్తాన్ని 78 లక్షల మంది ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. లబ్దిదారుల జాబితాపై ఏమైనా సందేహాలు ఉన్నవారు హెల్ప్‌లైన్ నంబర్ 0863-2347302 కు కాల్ చేయవచ్చు. సీఎం వైఎస్ జగన్ జనవరి 23వ తేదీన ఉదయం 9 గంటలకు గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి 9.45 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు పుట్టపర్తి ఎయిర్ పోర్టు నుంచి జగన్ హెలికాప్టర్‌లో బయల్దేరి 10.30 గంటలకు ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌కు చేరుకుంటారు. అనంతరం 10.30 నుంచి 10.40 గంటల వరకు ప్రజాప్రతిధుల తో సీఎం జగన్ మాట్లాడతారు. అక్కడి నుంచి బహిరంగ సభావేదిక వద్దకు వెళ్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.35 గంటల వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించనున్నారు. స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా సంఘాల) మహిళలతో సీఎం జగన్ మాట్లాడి వారి వివరాలు తెలుసుకుంటారు. అనంతరం కార్యక్రమంలో సీఎం జగన్ ప్రసంగిస్తారు. తరువాత వైఎస్సార్ అసరా నాలుగో విడత కింద డ్వాక్రా సంఘాల ఖాతాల్లో అయన నగదు జమ చేస్తారు. కార్యక్రమం పూర్తయ్యాక జగన్ స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలతో చర్చిస్తారు మధ్యాహ్నం దాదాపు 2 గంటలకు అక్కడి నుంచి బయల్దేరి మధ్యాహ్నం 2.30కు పుట్టపర్తి ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని.. అక్కడి నుంచి విమానంలో గన్నవరం బయలుదేరతారు. అటు నుంచి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారని అధికారులు తెలిపారు. వైఎస్ జగన్ ఉరవకొండ పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ మాధవ రెడ్డి తెలిపారు. ఇదివరకే సత్యసాయి ఎయిర్ పోర్ట్ పరిసరాలను అయన పరిశీలించారు. సీఎం జగన్ పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుని... ఇక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఉరవకొండ వెళ్తారన్నారని చెప్పారు. కార్యక్రమం పూర్తయ్యాక తిరిగి ఎయిర్ పోర్టుకు చేరుకుని ఇక్కడి నుంచి గన్నవరం ఎయిర్ పోర్టుకు ప్రత్యేక విమానంలో వెళతారని చెప్పారు. సీఎం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పనిచేయాలని సిబ్బంది, అధికారులను అదేశించారు.





లైగర్ డిజాస్టర్ తర్వాత రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఓ సాలిడ్ సక్సెస్ కోసం ఎంతగానో ప్రయత్నిస్తున్నాడు. గత ఏడాది వచ్చిన 'ఖుషి' ఆ రేంజ్ సక్సెస్ ని అందించలేకపోయింది. ఫ్యామిలీ లవ్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద ఫరవాలేదనిపించింది. కానీ రౌడీ హీరో నుండి ఫ్యాన్స్ మాత్రం బ్లాక్ బస్టర్ ఆశిస్తున్నారు. అందుకే ఈసారి పవర్ఫుల్ పోలీస్ పాత్రతో ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం రెండు సినిమాలకు కమిట్ అయ్యాడు. అందులో జెర్సీ మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ ఒకటి. ఇందులో విజయ్ దేవరకొండ కానిస్టేబుల్ పాత్రలో కనిపించనున్నాడు. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన శ్రీ లీలను హీరోయిన్గా తీసుకున్నారు. ఎప్పుడో మొదలవ్వాల్సిన ఈ మూవీ షూటింగ్ శ్రీ లీల వల్లే ఆలస్యం అయ్యింది. శ్రీలీలా వరుస సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉండడంతో ఈ ప్రాజెక్టు కోసం డేట్స్ కేటాయించలేకపోయింది. దాంతో ఈ ప్రాజెక్టు సెట్స్ పైకి వెళ్లకుండా వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని, తన ప్లేస్‌లో రష్మిక మందనని తీసుకున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని మూవీ టీం క్లారిటీ ఇచ్చింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ ప్రాజెక్టు నుంచి నిజంగానే శ్రీలీలా తప్పుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె స్థానంలో యానిమల్ మూవీలో సెకండ్ హీరోయిన్ గా నటించిన బాలీవుడ్ బ్యూటీ తృప్తి దిమ్రి తో పాటూ 'సప్త సాగరాలు దాటి' హీరోయిన్ రుక్మిణి వసంత్ లను మూవీ టీం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. యానిమల్ మూవీలో కనిపించింది కాసేపే అయిన తన గ్లామర్ ట్రీట్ తో కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంది తృప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత సోషల్ మీడియాలో నేషనల్ క్రష్ గా మారిన ఈ ముద్దుగుమ్మని ఇప్పుడు హీరోయిన్ గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈమెతో పాటు 'సప్త సాగరాలు దాటి' సినిమాలో తన న్యాచురల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్న రుక్మిణి వసంత్ ను కూడా మరో ఆప్షన్ గా పెట్టుకున్నారట. మరి ఈ ఇద్దరిలో విజయ్ దేవరకొండ సరసన ఎవరు నటిస్తారనేది త్వరలోనే తెలియనుంది. కాగా మార్చిలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ పరశురామ్ దర్శకత్వంలో నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' షూటింగ్ చివరి దశలో ఉంది. గీత గోవిందం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనా నెలకొన్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# పెళ్లి చేసుకోబోతున్న సోనారికా



సోనారిక భడోరియా 'మహాదేవ్' అనే పౌరాణిక సీరియల్ లో శివుడు భార్య పార్వతి పాత్రలో కనిపించి టీవీ ప్రేక్షకులకు ఎంతో సుపరిచితం అయింది. ప్రతి ఇంట్లోనూ ఆమె పేరు తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు, ఎందుకంటే ఆ పౌరాణిక సీరియల్ అంతగా విజయం సాధించింది. ఆ తరువాత సోనారిక తెలుగు సినిమా ప్రేక్షకులకి కూడా పరిచయం అయింది. మంచు విష్ణు, రాజ్ తరుణ్ నటించిన 'ఈడో రకం ఆడో రకం' సినిమాలో సోనారిక ఒక కథానాయకురాలిగా నటించింది. అంతకు ముందు నాగ శౌర్య కథానాయకుడిగా నటించిన 'జాదూగాడు' సినిమాతో కథానాయకురాలిగా తెలుగు తెరకి పరిచయం అయింది. బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా నటించిన 'స్పీడున్నోడు' సినిమాలో కూడా కథానాయకు రాలిగా నటించింది. కానీ ఆ తరువాత ఎందుకో ఆమెకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు, మళ్ళీ ముంబై వెళ్ళిపోయింది. 2022లో సోనారిక తన ప్రియుడు, వ్యాపారవేత్త అయిన వికాస్ తో నిశ్చితార్థం చేసుకుంది, కానీ వివాహం ఎప్పుడు చేసుకుంటుంది అనే విషయం మాత్రం అప్పుడు చెప్పలేదు. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఆమె తన వివాహం ఫిబ్రవరి 18న చేసుకోబోతున్నట్టుగా తెలుస్తోంది. అప్పుడెప్పుడో నిశ్చితార్థం చేసుకున్న సోనారిక పెళ్లి ఇప్పుడు చేసుకోవాలని అనుకోవడం ఆసక్తికరం. అయితే వాళ్ళిద్దరి సామాజిక మాధ్యమాల్లో ఈ ఇద్దరూ కలిసి వున్న ఫోటోలు చాలానే పోస్ట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులు కోరిక మేరకి ఈ ఇద్దరూ ఇక వివాహం బంధంలోకి అడుగుపెట్టాలని భావించినట్టుగా తెలుస్తోంది. అందుకే ఫిబ్రవరిలో పెళ్లి ముహూర్తం ఖరారు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఫిబ్రవరి 18న రాజస్తాన్‌లో ఈ వివాహం జరగనుందని, దీనికి దగ్గర బంధుమిత్రులు, సన్నిహితులు మాత్రమే హాజరువతారని సమాచారం. రాజస్తాన్ లోని రణతంబోర్‌లోని సవాయ్ మాధోపూర్‌లో ఘనంగా వీరి వివాహ వేడుక జరగనుందని అంటున్నారు. అధికారికంగా మాత్రం సమాచారం ఇవ్వాల్సి ఉందని తెలుస్తోంది. 2022 మే 19న తనకు కాబోయే భర్త వికాస్ తన చేతికి రింగ్ తొడిగిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది.ఆ పోస్ట్‌లో అతడికి బర్త్‌డే విషెస్ చెబుతూ తనకు కాబోయే భర్త అని ఆమె అనటం విశేషం. వీళ్లిద్దరూ చాలాకాలం పాటు డేటింగ్ లో వున్నారని వీరిద్దరి సన్నిహితులు చెపుతూ వుంటారు.

# ఎన్టీఆర్ 'దేవర' కి ఎలక్షన్ ముప్పు?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'దేవర'. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఎలాంటి అంచనాలు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గతంలో వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'జనతా గ్యారేజ్' మంచి కమర్షియల్ సక్సెస్ అందుకోవడంతో దేవర కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తి ఎదురు చూస్తున్నారు. ఆచార్య మూవీతో కెరియర్లో మొదటిసారి డిజాస్టర్ అందుకున్న కొరటాల శివ దేవర మూవీతో గట్టి కం బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నాడు. అందుకే ఈ సినిమాని భారీ బడ్జెట్ తో గ్రాండ్ స్కేల్లో రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నాడు. సముద్రం బ్యాక్ డ్రాప్ లో హై వోల్టేజ్ యాక్షన్ రివేంజ్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా నుంచి రీసెంట్గా రిలీజ్ అయిన గ్లింప్స్ వీడియో ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో తెలిసిందే. ఈ గ్లింప్స్ కాస్త సినిమాపై అంచనాలను తార స్థాయికి తీసుకెళ్ళింది. రెండు భాగాలుగా తెరకెక్కుతున్న 'దేవర పార్ట్-1' సమ్మర్ కానుకగా ఏప్రిల్ 5న గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నట్లు మూవీ టీమ్ సినిమాని అనౌన్స్ చేసినప్పుడే ప్రకటించారు. ఇప్పటికే సినిమా 85 శాతానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. కచ్చితంగా అనుకున్న సమయానికి సినిమా రిలీజ్ చేసేలా మూవీ టీం మిగతా షూటింగ్ పూర్తి చేసే పనిలో పడింది. ఇలాంటి తరుణంలో ఏపీ ఎలక్షన్స్ కారణంగా దేవర రిలీజ్ ని పోస్ట్ పోన్ చేసే అవకాశాలు ఉన్నట్లు లేటెస్ట్ ఫిలిం సర్కిల్స్ లో ఓ న్యూస్ వినిపిస్తోంది.

ఎలక్షన్ టైం లో సినిమా రిలీజ్ చేస్తే అధికాస్త సినిమా కలెక్షన్స్ పై ప్రభావం పడే అవకాశం ఉంది. ఒకవేళ దేవర రిలీజ్ టైం లో ఏపీ ఎలక్షన్స్ ఉంటే సినిమాని పోస్ట్ పోన్ చేయడం గ్యారెంటీగా కనిపిస్తోంది. దేవర పోస్ట్ పోన్ అయితే అదే డేట్ అంటే ఏప్రిల్ 5న విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' ని దానికంటే ఓ వారం ముందు సిద్దు జొన్నలగడ్డ 'టిల్లు స్క్వేర్' మార్చి 30న రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. నిజానికి 'టిల్లు స్క్వేర్' ఫిబ్రవరి 9నే రిలీజ్ కావాలి. కానీ ఆ డేట్ కి రవితేజ 'ఈగల్' సినిమా రాబోతోంది. అందుకే దేవర రిలీజ్ పోస్ట్ పోన్ అయితే మార్చి 30న సినిమాని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అంటే ఫ్యామిలీ స్టార్, టిల్లు స్క్వేర్.. ఈ రెండు సినిమాల రిలీజ్ లు 'దేవర' మూవీపైనే డిపెండ్ అయి ఉన్నాయి.

## అయోధ్యప్రాణప్రతిష్ఠ వేళ 15మంది శిశువుల జననం

ఇండోర్, : అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం జరిగిన వేళ పలువురు గర్భిణులకు చిరస్మరణీయ క్షణంగా నిలిచిపోయింది. ఈ పవిత్ర సమయంలోనే మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో రెండు ప్రభుత్వాసుపత్రుల్లో 15మంది శిశువులు జన్మించారని అధికారులు వెల్లడించారు. వీటిలో 11 సాధారణ ప్రసవాలు కాగా.. మిగిలినవారికి సిజేరియన్ ద్వారా కాన్పులు జరిగినట్లు ఎంటీహెచ్ ఆస్పత్రి సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సుమిత్రా యాదవ్ వెల్లడించారు. పుట్టిన శిశువులంతా ఆరోగ్యంగానే ఉన్నట్లు తెలిపారు. మరోవైపు, దేపాల్‌పుర్ సివిల్ ఆస్పత్రిలో లోకేశ్, సంజన దంపతులకు ఆడ శిశువు జన్మించినట్లు అక్కడి వైద్యురాలు తెలిపారు. సంజనకు జనవరి 22న కాన్పు చేయాలని తాను ముందుగానే వైద్యులను కోరగా.. ప్రసవానికి తగిన సమయం పూర్తికాకపోవడంతో వైద్యులు నిరాకరించారని లోకేశ్ అనే వ్యక్తి తెలిపారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం 11గంటల సమయంలో తన భార్యకు నొప్పులు రావడంతో సిజేరియన్ చేశారని, తమకు పాప పుట్టిందని.. తల్లీబిడ్డ ఆరోగ్యంగానే ఉన్నట్లు అతడు ఓ వార్తా సంస్థకు తెలిపారు. ఇండోర్‌లో జనవరి 22న జన్మించిన 15మందిలో మగ, ఆడ శిశువులు ఎందరనే వివరాలు మాత్రం తెలియలేదు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగుతున్న ఈ చారిత్రక రోజును చిరస్మరణీయంగా మలచుకోవాలన్న ఆశతో ప్రసవ తేదీ దగ్గరపడిన అనేకమంది గర్భిణులు తమకు సిజేరియన్ ప్రసవం చేయాలని వైద్యులపై ఒత్తిడి చేసినట్లు ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# 2024 లోనూ మెగాస్టార్ దూకుడే దూకుడు!



మార్కెట్ లో మలయాళ కంటెంట్ ఏ రేంజ్ లో ఫేమస్ అవుతుందో చెప్పాల్సిన పనిలేదు. ఓటీటీలు అందుబాటులోకి వచ్చాక మలయాళ సినిమాలు అన్ని భాషలకు మరింత చేరువవుతున్నాయి. ఒకప్పటి మలయాళ సినిమా అంటే కేవలం స్థానిక థియేటర్లకే పరిమితయ్యేది. కానీ నేటి ఓటీటీ ట్రెండ్ అందుబా టులోకి రావడంతో మలయాళ సినిమా క్రేజ్ రెట్టింపు అవుతుంది. అన్ని భాషల్లోనూ ఆ సినిమాలకు మంచి ఆదరణ దక్కుతుంది. టాలీవుడ్ లో మలయాళ సినిమాలు రీమేక్ అవుతున్నాయంటే ఓటీటీ కూడా ఓ కారణం అని చెప్పొచ్చు. అక్కడ రెస్పాన్స్ చూసే వాటిని రీమేక్ రూపంలో ఇతర భాషల్లోకి తీసుకొస్తున్నారు. ఇప్పుడీ ట్రెండ్ మరింత పెరిగింది. ఫలితంగా అక్కడ చిన్న చిన్న నటులు సైతం వెలుగులోకి వస్తున్నారు. ఇతర భాషల్లోనూ అవకాశాలు అందుకుంటున్నారు. ఇక యధావిధిగా మరోసారి మాలీవుడ్ సినిమాలకు ప్రేక్షకులకు ఓటీటీలో దాసోహం అవుతున్నారు. అందులో మాలీవుడ్ మెగాస్టార్ మమ్ముట్టి మరోసారి ముందు వరుసలో కనిపిస్తున్నారు. గత ఏడాది అయన నటించిన నాలుగు సినిమాలు రిలీజ్ అయ్యాయి. నాలుగు మంచి విజయాలు సాధించినవే. స్టార్ అనే ఇమేజ్ లేకుండా తెరకెక్కిన ఆ సినిమాలు మంచి ఫలితాలు సాధించాయి. 'నన్పగల్ రదు మయ గం'..'క్రిస్టోఫర్'..' కన్నూర్ స్క్వాడ్'..'కాదల్ ది కోర్' గత ఏడాది రిలీజ్ అయినవే. 70 ఏళ్ల వయసు లోనూ మమ్ముట్టి నటించిన తీరు మరోసారి అందర్నీ మెప్పించింది. అంతకన్నా ముందు అమ్మ నాలుగు డిఫరెంట్ స్టోరీలతో ప్రేక్షకుల్ని అలరించారు. నాలుగు కథలు ఒకదానికొకటి ఏ మాత్రం సంబంధం లేకుండా వైవిధ్యతో ప్రేక్షకుల్ని అలరించిన చిత్రాలవి. కంటెట్ తో పాటు నటీనటులు ఎంతో బ్యాలెన్స్ గా చేసిన చిత్రాలవి. స్టార్ అనే ఇమేజ్ ని మమ్ముట్టి పక్కనబెట్టిన చేసిన చిత్రాలవి. రెండు సినిమాల్లో కమర్షియల్ అంశాలు జోప్పించినా మరీ అతిలేదు. ఇలాంటి సినిమాలు చూసినప్పుడు తెలుగు హీరోలు ఇలాంటి ప్రయత్నాలు ఎందుకు చేయరు? అనే ఓ ప్రశ్న మదిలో తప్పక మెదులుతుంది. మరి మన హీరోలు ఇప్పటికైనా ఆ తరహా ప్రయత్నాలు చేస్తారేమో చూడాలి. 2024 లోనూ మమ్ముట్టి ఐదారు సినిమాలతో మెప్పించడానికి రెడీ అవుతున్నారు.

## కమనీయం రమణీయం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

కౌతాళం: శ్రీరామ జన్మభూమి అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమమును పురస్కరించుకొని శోభాకృత నామ సంవత్సరం ఉత్తరాయణం ద్వాదశి సోమవారము రోజున. శ్రీరామ జన్మస్థలం అయోధ్యలో శ్రీరామ నూతన దేవాలయం మరియు శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని రాజన గర్ క్యాంపు లో శ్రీ రామఆలయంలో అష్టవదాన సదానంద శాస్త్రి జ్యోతిష్కులు వారిఅధ్వర్యంలో స్వామివారికి జలాభిషేకము పంచామృతాభిషేకము వస్త్రాభరణం పూల అలంకరణ ధుప దీప నైవేద్యము సమర్పించి. స్వాములవారిని పూజలు నిర్వహించారు. శ్రీరామ ప్రవచనాలు అంజనేయ స్వామి వారి మహిమలు మరియు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల వైభవంగా జరిపించారు శ్రీ సీతారాములుగా వెంకటపతి రాజు మరియు వారి సతీమణి దంపతులుగా కూర్చున్నారు.మధ్యాహ్నం వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు .మరియు సాయంకాలం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు శ్రీరామ దేవాలయము నుండి పురా వీధుల్లో శ్రీ సీతారాముల ,శ్రీ అంజనేయ స్వామి, లక్ష్మణ ,విగ్రహాలను ఊరేగించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామపెద్దలు గ్రామ నాయకులు వెంకటపతి రాజు, గణపతి రాజు, నరసింహా రాజు, శ్రీను, పెద్ది రాజు,సత్యనారాయణ రాజు.దాట్ల సుబ్బరాజు ,సుబ్రహ్మణ్యం రాజు వెంకట రామరాజు , డాక్టర్ రాజానందు మరియు గ్రామ ప్రజలు ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు శ్రీ సీతారామ ఆలయంలో ప్రసాదములు మరియు టెంకాయను సమర్పించారు. వచ్చిన భక్తులకు రామాలయం తరఫున ఫల హారములు మరియు ప్రసాదములు అందించారు.

# గులాబీ నుంచి చేజారునున్న కార్పొరేషన్



**కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 22:** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి బీఆర్ఎస్ ఇంకా తేరుకోకముందే.. అ పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే నల్లగొండ కార్పొరేషన్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు మున్సిపాలిటీలు బీఆర్ఎస్ నుంచి 'హస్త'గతమయ్యాయి. కార్పొరేటర్లు, కౌన్సిలర్లు సొంత పార్టీ మేయర్లు, చైర్మన్లపై అవిశ్వాసం ప్రకటిస్తున్నారు. ఇలా ఇప?పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు మున్సిపాలిటీలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. ఇంకా అనేక మున్సిపాలిటీలు హస్తగతం కావడానికి సిద్ధంగా ఉన్నాయి. అధికారంలో లేని గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు అడ్డుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. చేష్టలుడిగి చూస్తున్నారు. ఈ జాబితాలో బీఆర్ఎస్ కంచుకోట అయిన కరీంనగర్ కార్పొరేషన్ కూడా చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు పార్టీని చీల్చే దిశగా పావులు కదుపుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంతకాలం అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరాచకాలు చేసిన సదరు నేతలు.. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరేందుకు యత్నిస్తున్నారు. తొమ్మిది మంది కార్పొరేటర్లు ఇప్పటికే హస్తం పార్టీతో టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నాలు చేసు?తన్నారు.కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్ అండతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నేతలు పదేళ్లు అరాచకాలు సాగించారు. పేద, మధ్య తరగతి భూములను కబ్జా చేసి, సెటిల్‌మెంట్ల పేరుతో డబ్బులు వసూలు చేశారు. నకిలీ డాక్యుమెంట్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. ప్రభుత్వ భూములను అక్రమించుకున్నారు. ఇక మాజీ మంత్రివర్యులు కూడా తక్కువేం తినలేదు. తమ అనుచరులు చేస్తున అరాచకాలను అడ్డుకోకపోగా, అండగా నిలిచారు. ఇక జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పేరుతో ఎస్సారెస్పీ భూమలకు గంగుల కమలాకర్ ఎసరు పెట్టారు. మూడెకరాలను జర్నలిస్టులకు పంచి 10 ఎకరాలు తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అది జరిగేది. కరీంనగర్‌లో గంగుల గెలిచినా.. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోవడంతో ఈ గుట్టు రట్టయిది.పదేళ్ల కరీంనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు సాగించిన అరాచకాలపై ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణితోపాటు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు చేసిన కబ్జాలు, భూదందాలపై నివేదిక ఇవ్వాలని కాంగ్రెస్ నేతలను ఆదేశించారు. ఈమేరకు స్థానిక నేతలు కబ్జా నేతల చిట్టా తయారు చేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా పోలీస్ బాస్ కూడా బీఆర్ఎస్ కార్పొరేటర్లు, గతంలో మాజీ మంత్రి అనుచరులమని చెప్పుకుని కొంతమంది నాయకులు సాగించిన భూ దందాలపై దృష్టిపెట్టారు. బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి కబ్జాదారలపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతున్నారు.ఒకవైపు మంత్రి, మరోవైపు పోలీసులు బీఆర్ఎస్ నేతలు, కరీంనగర్ కార్పొరేటర్ల సాగించిన అరాచకాల చిట్టా విప్పుతున్నారు. దీంతో కబ్జా నేతల్లో అలజడి మొదలైంది. ఇప్పటికే భూకబ్జా కేసులో కార్పొరేటర్ తోట రాములు, బీఆర్ఎస్ నాయకుడు తోట రాములు అరెస్ట్ అయ్యారు. దీంతో తమ వంతు ఎప్పుడు వస్తుందో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో కొందరు గులాబీ పార్టీ వీడి హస్తం గూటికి చేరేందుకు మంతనాలు జరుపుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ శరణు వేడుకునే ప్రయత్నం చేసు?తన్నారు. ఈమేరకు స్థానక కాంగ్రెస్ నాయకులతో మంతనాలు జరువుతున్నారు. పొన్నం అపాయింట్‌మెంట్ కోసం ఎదురు చూస్తున్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్.. ఈ విషయంలో ఎలా వ్యవహరిస్తారన్నది ఇప్పుడు అసక్తిగా మారింది. ఒకవైపు కబ్జాదారులపై కొరడా ఝుళిపించాలని ఆదేశించిన మంత్రి.. ఇప్పుడు బీఆర్ఎస్‌లోని అవినీతి, భూకబ్జా నేతలు, కార్పొరేటర్లకు అపాయింట్ మెంట్ ఇస్తారా అన్న చర్చ జరుగుతోంది. ఏ ఎండకు అ గొడుగు పట్టే నేతలను కాంగ్రెస్ లో చేర్చుకుంటే.. బీఆర్ఎస్ మురికి కాంగ్రెస్ అంటడం ఖాయం. దీని ప్రభావం వచ్చే లోక్‌సభ ఎన్నికలపై పడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీలో అక్రమాలను వెలికి తీసిన మంత్రి.. ఎస్సారెస్పీ భూమి అన్యాక్రాంతం కాకుండా అపారు. దీంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌లో ఉండి అరాచకాలు చేసిన నేతలు, కార్పొరేటర్లను ఇప్పుడు కాంగ్రెస్‌లో చేర్చుకుంటే మంత్రిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసం దెబ్బతింటుందని పేర్కొంటున్నారు.

## కఠిన దీక్షను విరమించిన మోడీ

**ప్రాణప్రతిష్ట ముగియడంతో చరణామృత్ సేవనం**



అయోధ్య, : అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోదీ తన ఉపవాసాన్ని విరమించారు. ఈ క్రతువు కోసం 11 రోజుల నుంచి అయన ఉపవాస నియమాలను పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం అనంతరం రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు గోవింద్ దేవ్ గిరి మహారాజ్ ప్రధాని మోదీకి 'చరణామృత్' ను తాగించారు. అనంతరం ప్రత్యేక అనుష్ఠానం పాటించినందుకు అయన్ను అభినందించారు. తాను 11 రోజుల పాటు ప్రత్యేక అనుష్ఠానం పాటించనున్నట్లు ప్రధాని మోదీ జనవరి 12వ తేదీన ప్రకటించారు. ఈ మేరకు అయన యూట్యూబ్ ఛానల్‌లో సందేశాన్ని పోస్టు చేశారు. అయోధ్యలో చారిత్రక ఘట్టానికి సాక్షిగా ఉండటం తన అదృష్టమని పేర్కొన్నారు. 'రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులే ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించే అదృష్టం దేవుడు నాకిచ్చాడు. దీనిని దృష్టిలో పెట్టుకొనే నేటి నుంచి ప్రత్యేక అనుష్ఠానం పాటిస్తున్నా' అని నాడు పేర్కొన్నారు. ఇందులోభాగంగా కేవలం దుప్పటి మాత్రమే వేసుకొని నేలపై నిద్రించారు. కొబ్బరినీళ్లు మాత్రమే తాగారు. అనుష్ఠానంలో భాగంగా పాటించే నియమాల మేరకు సూర్యోదయానికి ముందే నిద్ర లేవటం, యోగా.. ధ్యానం చేయటం వంటివి అచరించారు. ప్రాణ ప్రతిష్ఠ పూర్తయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 11 రోజుల అనుష్ఠాన దీక్షని విరమించారు. గోవింద్ దేవ్ గిరి మహారాజ్ చేతుల మీదుగా అయన తీర్థం తీసుకున్నారు. దీన్ని చరణామృత్‌గా పిలుస్తారు. పాలతో తయారు చేసిన ఈ తీర్థాన్ని పూజాక్రతువులో వినియోగిస్తారు. ఇదే తీర్థాన్ని ప్రధాని మోదీకి ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సమయంలో ప్రధాని మోదీపై అయన ప్రశంసలు కురిపించారు. కొంత మంది అధ్యాత్మిక గురువుల ఉపదేశం మేరకు ఈ మంత్రాన్ని అయన రోజూ జపించారు. ఇలాంటి దీక్ష చేసే సమయంలో ఈ మంత్రాన్ని జపించడం చాలా ముఖ్యమని, అది ఎంతో శక్తిమంతమైనదనీ తెలుస్తోంది. కొన్ని పవిత్ర గ్రంథాలనూ పఠించారు. కొన్ని కఠినమైన నిబంధనలు పాటించారు. చాలా నిష్ఠగా ఉన్నారు. నేలపైనే నిద్రించారు. రోజూ గోపూజ చేయడంతో పాటు దానాలు చేశారు. ముఖ్యంగా అన్నదానం, వస్త్రదానం చేశారు. షెడ్యూల్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఈ నిష్ఠను కచ్చితంగా అనుసరిస్తానని ప్రధాని మోదీ తన సన్నిహితులతో చెప్పారు.

## అయోధ్యలో ప్రముఖుల సందడి





అయోధ్య, : అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా కొనసాగుతోంది. 'జై శ్రీరామ్' నినాదాలతో అక్కడి వీధులన్నీ మార్మోగాయి. ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు రామ మందిరం వద్దకు చేరుకున్నారు. తెదేపా అధినేత చంద్రబాబు, ప్రముఖ సినీ, క్రీడా ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి, అమితాబ్‌బచ్చన్, సచిన్ తెందూల్కర్, అనిల్‌కుంబ్లే, జాకీ ష్రాఫ్, రామ్‌దేవ్ బాబా తదితరులు వచ్చారు. 'రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్' అధినేత ముకేశ్ అంబానీ దంపతులు, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అక్కడికి చేరుకున్నారు. మరోవైపు అయోధ్యలో సాంస్కృతిక ప్రదర్శనలు అకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ నృత్యాలు, సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రామాయణ ఘట్టాలను వివరిస్తూ పలువురు గాయకులు గీతాలను అలపిస్తున్నారు. ప్రముఖ గాయకుడు శంకర్ మహదేవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అయోధ్యలో అరుదైన ఘటన

**గుండెపోటు వచ్చిన భక్తుడిని కాపాడిన వాయుసేన సిబ్బంది**

అయోధ్య, : అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి హాజరైన ఓ భక్తుడికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. వాయుసేన సత్వరం స్పందించడంతో అతడి ప్రాణం నిలిచింది. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరుగుతుండగా ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు వచ్చిన రామకృష్ణ శ్రీవాస్తవ (65) అనే భక్తుడికి గుండెపోటు వచ్చింది. వింగ్ కమాండర్ మనీశ్ గుప్తా నేతృత్వంలో ఆరోగ్య మైత్రి డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు చెందిన క్యూబ్ బృందం వెంటనే స్పందించింది. ఘటనా స్థలి నుంచి వెంటనే తరలించి అతనికి చికిత్స అందించింది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు గోల్డెన్ అవర్‌గా పిలిచే తొలి గంటను వాయుసేన బృందం సమర్థంగా వినియోగించుకుందని ఎయిర్‌ఫోర్స్ ఓ ప్రకటనలో తెలిపింది. చికిత్స ప్రారంభించే సమయానికి శ్రీవాస్తవ బీపీ ప్రమాదకర స్థాయిలో ఉందని పేర్కొంది. సత్వరమే చికిత్స అందించడంతో ప్రాణం నిలిచింది. అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా మారిన అనంతరం స్థానిక అస్పత్రికి తరలించారు. ఎవరికైనా ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఏర్పడితే సత్వరమే స్పందించేందుకు వీలుగా ఆరోగ్య మైత్రి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ కింద క్యూబ్-భీష్మ్ పేరిట అయోధ్యలో రెండు మొబైల్ హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటిలో అత్యవసర సమయంలో వైద్యం అందించేందుకు వీలుగా అత్యాధునిక వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచారు.

## అయోధ్య అంతా త్రేతాయుగంలో ఉన్నట్లుగా ఉంది

**ఇక్కడంతా ఇక రామమయం**

**ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్**



అయోధ్య, : అయోధ్య ప్రాణపత్రిష్టతో ఇక్కడంతా..త్రేతాయుగంలో ఉన్నట్లుగా ఉందని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. అయోధ్యలో ఇకపై కర్ఫ్యూలు, కాల్పులు ఉండవని ఆదిత్యనాథ్ అన్నారు. రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత ప్రసంగించిన అయన నాటి ములాయం సింగ్ యాదవ్ ప్రభుత్వంపై పరోక్షంగా మండిపడ్డారు. 'ఇకపై అయోధ్య పక్రియకు ఎవరూ అడ్డంకిగా మారరు. అయోధ్య వీధులు బుల్లెట్ల మోతతో ప్రతిధ్వనించవు. కర్ఫ్యూ ఉండదు. ఇప్పుడు దీపోత్సవం, రామోత్సవాలు జరుగుతాయి. రామకీర్తనలు ప్రతిధ్వనిస్తాయి. ఈ రోజు ఇక్కడ జరిగిన రామ్ లల్లా ప్రతిష్ఠాపన రామరాజ్యం స్థాపనను సూచిస్తుందని అన్నారు. కాగా, 1990లో ఎస్పీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ ప్రభుత్వం హయాంలో అయోధ్యలో ఘర్షణలు జరిగాయి. ఈ నేపథ్యంలో జరిగిన పోలీస్ కాల్పుల్లో 17 మంది కరసేవకులు మరణించారు. యోగి ఆదిత్యనాథ్ తన ప్రసంగంలో పరోక్షంగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. రామ మందిరం కోసం ఎంతో మంది తమ జీవితాలను త్యాగం చేశారని అన్నారు. మరోవైపు రామ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఏకైక బీజేపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కావడం విశేషం. అలాగే ప్రధాని మోదీతో కలిసి గర్భగుడిలో జరిగిన పూజా క్రతువుల్లో కూడా అయన పాల్గొన్నారు.

## బాలరాముడి సేవలో తరలించిన ప్రముఖులు

**చినజీయర్ సహా ప్రముఖుల అయోధ్యకు రాక**

**ఇదోక అద్భుత అనుభూతి అన్న పవన్ కళ్యాణ్**

అయోధ్య, : అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా కొనసాగింది. 'జై శ్రీరామ్' నినాదాలతో అక్కడి వీధులన్నీ మార్మోగాయి. ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు రామమందిరం వద్దకు చేరుకుని స్వామిని దర్శించున్నారు. దేశ వ్యాప్తంగా కొన్ని కోట్ల హృదయాలు అయోధ్య రామాలయ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం కోసం ఎదురు చూశాయి. అలాంటి అద్భుత ఘట్టం సోమవారం అవిష్కృతమైంది. మధ్యాహ్నం 12:38 గంటలకు అభిజిత్ లగ్నంలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలందరి తరఫున ప్రతినిధిగా నిలిచి ఈ మహత్తర కార్యంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించేందుకు సినీ, రాజకీయ, పారిశ్రామిక వేత్తలు తరలివచ్చారు. 500 ఏళ్ల నాటి కల సాకారమైందంటూ హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ అధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి, రామ్‌దేవ్ బాబు తదితరులు హాజరయ్యారు. తెదేపా అధినేత చంద్రబాబు, ప్రముఖ సినీ, క్రీడా ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి, రామ్‌చరణ్, పీటీ ఉష, అమితాబ్‌బచ్చన్, అనిల్‌కుంబ్లే, జాకీ ష్రాఫ్, రామ్‌దేవ్ బాబా తదితరులు వచ్చారు. ఇదొక అత్యద్భుతమైన అనుభవం. దేశ ప్రజలు గర్వపడే రోజు ఇదని నటుడు చిరంజీవి అన్నారు. విశ్వాసం, పవిత్రత నడుమ అయోధ్యలోని రామ మందిరాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. ఐక్యత, అధ్యాత్మికతకు ఇది చిహ్నంగా నిలుస్తుంది. ఇదొక చారిత్రక ఘట్టం. దీనికి సాక్షిగా నిలిచినందుకు గర్వంగా ఉందని మహేశ్‌బాబు అన్నారు. రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ చారిత్రక ఘట్టం. ఈ కార్యక్రమానికి నన్ను అహ్వానించినందుకు ధన్యవాదాలు. సుందరమైన ఈ దేవాలయాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా సందర్శించాలని నటుడు ఆయుష్మాన్ ఖురానా అన్నారు. శ్రీరాముడి ఆశీస్సులు తీసుకునేందుకు వచ్చాను. అద్భుతమైన అనుభూతి కలిగింది. జీవితంలో ఒకసారి మాత్రమే ఇలాంటి అవకాశం వస్తుంది. దేశ ప్రజలు గర్వపడాల్సిన క్షణాలివని నటుడు రామ్‌చరణ్ అన్నారు. శ్రీరాముడు నన్ను భావోద్వేగానికి గురి చేశారు. అయన స్వరూపం ముగ్ధమనోహరంగా ఉంది. రామ్‌లల్లాను చూస్తే స్వామివారే స్వయంగా ఇక్కడ కొలువుదీరినట్లు ఉంది. దేశ ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నానని బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ అన్నారు. జనసేన అధినేత, ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ కూడా బాల రాముని సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని కీలక విషయాలు వెల్లడించారు. ఈ రోజు నాకు చాలా భావోద్వేగంగా ఉంది. ప్రాణ ప్రతిష్ఠ సమయంలో నా కళ్ళ నుంచి కన్నీళ్లు కారాయి. ఈ అద్భుతమైన మహోత్సవం భారతదేశాన్ని ఒకే జాతిగా బలోపేతం చేసింది. కార్యక్రమం అనంతరం పవన్‌కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ..ఇది నాకెంతో ఉద్వేగభరితమైన రోజు. ప్రాణప్రతిష్ఠ సమయంలో తెలియకుండానే కన్నీళ్లు వచ్చేశాయి. ఎన్నో ఏళ్ల కల నెరవేరిన క్షణాలివి. ఇది భారత్‌ను మరింత ఏకం చేస్తుంది. రానున్న రోజుల్లో ఇక్కడికి వచ్చేవారి సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నా. అయోధ్య కోసం ఏదైనా చేయాలని ఉంది. భవిష్యత్తులో ఆ దిశగా ప్రయత్నిస్తానని అన్నారు. శ్రీరామచంద్రుడు ధర్మం, సహనం, త్యాగం, ధైర్యసాహసాలకు ప్రతిరూపం. అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. శ్రీరాముని మార్గంలోనే భారత దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంది. అయోధ్య రామాలయ నిర్మాణంలో మనందరం పాల్పంచుకోవడం సమిష్టి బాధ్యత' అని పేర్కొన్నారు. అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి ప్రత్యేక విమానంలో లక్నో వెళ్లి.. అక్కడి నుంచి అయోధ్య బాల రాముని సన్నిధికి చేరుకున్నారు పవన్. గతంలో అయోధ్య అలయానికి రూ. 30లక్షలు విరాళం ప్రకటించారు. 500 ఏళ్ళ నాటి కల సాకారమవుతున్న వేళ ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు.

## అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటు చేయడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదా? : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ : అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని రాజకీయాలకు అతీతంగా కోరుతుంటే కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు అంటగట్టడం సరికాదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. భారత జాగృతి సంస్థ కోరడమే మీకు అభ్యంతరమా? లేక అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయడమే మీకు అభ్యంతరమా? అని సూటిగా ప్రశ్నించారు. స్ఫూర్తిదాయక వీరులకు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లోనే జాగృతి సంస్థ ద్వారా పోరాటం చేసి అసెంబ్లీ అవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయిం చామన్నారు. ఇప్పుడు కూడా అసెంబ్లీ అవరణలో పూలే విగ్రహ ఏర్పాటు కోసం రాజకీయాలకు అతీతంగా మరో పోరాటాన్ని సాగిస్తామన్నారు. రాజకీయాల కోసం, సంకుచిత మనస్తత్వంతో ఈ మహా కార్యాన్ని అవహేళన చేయరని అశిస్తున్నట్లు చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే మహోన్నతుడు, అణగారిన ప్రజల్లో చైతన్యం నింపిన మహా మనిషి. అందుకే ఏప్రిల్ 11 నాటికి పూలే విగ్రహాన్ని తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని భారత జాగృతి తరుపునే కాకుండా యావత్ తెలంగాణ ప్రజల తరుపున వినమ్రంగా మరోసారి కోరుతున్నానని కవిత తెలిపారు.



### ఎన్నో జన్మల పుణ్యఫలం అయోధ్య: అనంత శ్రీరామ్

ఏలూరు, : ఎన్నో జన్మల పుణ్యఫలం అయోధ్య రాముని భవ్య మందిర దర్శనమని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ తెలిపారు. సోమవారం నాడు నూజివీడులో రామభక్తుల సంబురాల మహోత్సవంలో ముఖ్య అతిథిగా అనంత శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ... 500 ఏళ్ల పోరాటం, వందేళ్ల న్యాయ పోరాటం, లక్షలాది రామ భక్తుల ప్రాణదానాలు, కరసేవకుల త్యాగాల ఫలితంగా రాముడికి భవ్య రామ మందిరం నిర్మించుకున్నామని తెలిపారు. ప్రభాత భానుడి కాంతులు విరజిమ్మే బాల రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ అపురూప ఘట్టానికి రెండు కళ్లతో దర్శించుకోవడం నిజంగా మన పూర్వజన్మ సుకృతమని చెప్పారు. మతాలు, వర్ణాలు, వర్గాలకు అతీతంగా రాముని సేవను చేసుకోవాలని అనంత శ్రీరామ్ తెలిపారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.